# రైతుల పట్ల నిబద్ధతకు నిదర్శనం రైతు భరోసా



వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 19 ఏప్రిల్, 2026 | పేజీలు : 08

# సమస్యల పరిష్కారానికి గ్రామాలకే వస్తా



రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** ప్రజల సమస్యలను పరిష్కరించడానికి గ్రామాలకే స్వయంగా వస్తానని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. శనివారం ధర్మారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో సుమారు రూ.2 కోట్లతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి అట్లూరు లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి శంకుస్థాపన చేసి, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ధర్మారం మండలంలోని అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు.విద్యార్థులకు సాంకేతిక విద్య అందించేందుకు ఎర్రగుంటపల్లిలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. ధర్మారం మండల కేంద్రంలోని ఎస్టీ మినీ గురుకుల పాఠశాలను పదవ తరగతి వరకు అప్‌గ్రేడ్ చేసి, 75 శాతం ట్రైబల్ విద్యార్థులకు, 25 శాతం ఇతర వర్గాలకు సీట్లు కేటాయిస్తామని తెలిపారు.మండల కేంద్రంలో మినీ స్టేడియం ఏర్పాటు చర్యలు తీసుకుంటున్నామని, ఇది యువతకు క్రీడల్లో ప్రోత్సాహం కలిగిస్తుందని మంత్రి పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేకుండా వారంలో మూడు రోజుల పాటు నియోజకవర్గంలో పర్యటిస్తూ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మొక్కజొన్న రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అవసరమైతే ధర్మారం మండల కేంద్రంలో కూడా మక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మండలంలోని 61 మంది రైతులకు రూ.18.24 లక్షల సబ్సిడీతో వ్యవసాయ పరికరాలు అందించడం అభినందనీయమని తెలిపారు. ధర్మారం మార్కెట్ కమిటీ పరిధిలో సుమారు రూ.2 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియను రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి, 48 గంటల్లో చెల్లింపులు జరిపే విధంగా చర్యలు తీసుకుంటున్నామని,అనంతరం మండలంలోని 61 మంది రైతులకు రూ.18.24 లక్షల విలువైన వ్యవసాయ పరికరాలను పంపిణీ చేశారు. అలాగే 23 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులు, ఒకరికి షాదీ ముబారక్ చెక్కు, పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్ లా నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణు,డి.సి.ఓ.శ్రీమాల, జిల్లా పౌర సరఫరాల శాఖ శ్రీనాథ్, సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు ,తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు



కలెక్టర్ హరిత

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :**ఇతర విద్యార్థులతో సమానంగా దివ్యాంగ విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ హరిత పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జన్కాపూర్‌లో గల భవిత కేంద్రంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్. లలితతో కలిసి దివ్యాంగ విద్యార్థులకు టీచింగ్, లర్నింగ్ మెటీరియల్‌ను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం తరపున పూర్తి స్థాయి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. దివ్యాంగ విద్యార్థుల పట్ల ఎవరూ నిర్లక్ష్యం వహించకూడదని, వారు చదువుతో పాటు క్రీడల్లోనూ అద్భుతంగా రాణిస్తున్నారని ప్రశంసించారు. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన క్రీడల పోటీల్లో జిల్లాకు చెందిన దివ్యాంగ క్రీడాకారులు మంచి ప్రతిభ కనబర్చారని కలెక్టర్ గుర్తు చేశారు. దివ్యాంగ విద్యార్థులకు ఐఇఆర్‌పిలు అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మండల విద్యాశాఖ అధికారి సుభాష్, విలీన విద్యా కోఆర్డినేటర్ శాంతికుమార్, ఐఇఆర్‌పిలు, దివ్యాంగ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జనగణన ప్రక్రియ నిర్వహణ

జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్



**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్:** జనగణన ప్రక్రియ విజయవంతంగా నిర్వహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలో జనగణన ప్రక్రియకు ఎంపికైన ఎన్యూమరేటర్లకు, సూపర్వైజర్లకు శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ జనగణన ప్రక్రియ దేశ అభివృద్ధికి కీలకమని, ఖచ్చితమైన గణాంకాలు సేకరించడం ద్వారా ప్రభుత్వ పథకాల రూపకల్పన, అమలు సులభమవుతుందని తెలిపారు.ఎన్యూమరేటర్లు ,సూపర్వైజర్లు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.శిక్షణలో భాగంగా ఇంటింటి వివరాల సేకరణ విధానం, డిజిటల్ పద్ధతుల్లో డేటా నమోదు, ప్రజలతో వ్యవహరించే తీరు, గోప్యత పరిరక్షణ వంటి అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. ఫీల్డ్‌లో ఎదురయ్యే సమస్యలు, వాటి పరిష్కారాలపై మార్గదర్శకాలు అందించారు.జిల్లాలో జనగణన ప్రక్రియను సమయానికి పూర్తి చేయాలని, ప్రతి ఇంటి సమాచారం సరిగ్గా నమోదు చేయాలని అధికారులందరికీ సూచించారు. ప్రజల సహకారం లేకుండా జనగణన సాధ్యం కాదని, అందువల్ల ప్రజలు కూడా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, జగిత్యాల మున్సిపల్ కమిషనర్ స్పందన, జగిత్యాల రూరల్ తహసిల్దార్ హకీమ్, శిక్షకులు,ఎన్యూమరేటర్లు,సూపర్వైజర్లు, సంబంధిత శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న, సన్‌ఫ్లవర్ పంట కొనుగోళ్లలో

# సర్కారు నిర్లక్ష్యం



వివరాలు మెయిన్‌లో...

## మహిళలకు చట్టబద్ధత కల్పించడంలో తృణమూల్ వ్యతిరేకి

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:**మహిళలకు చట్టబద్ధత కల్పించడంలో తృణముల్ వ్యతిరేఖంగా ఓటింగ్ చేశారని బీజేపి నాయకులు ఎల్లారెడ్డిపేటలో శనివారం మండల కేంద్రంలో ఉన్న ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు..131 వ రాజ్యాంగ సవరణ బిల్లు నరేంద్రమోడి ప్రవేశపెట్టిన కు కాంగ్రెస్ కూటమి వ్యతిరేఖంగా ఓటు వేశారన్నారు.మహిళలకు 33 శాతం కల్పించాలని సంకల్పిస్తే కాంగ్రెస్ వ్యతిరేఖించిందని మహిళలోకం వారికి తగిన బుద్ధి చెబుతారని బీజేపి మండల పార్టీ సీనియర్ నాయకులు దాసరిగణేష్,మాలోతుకిరణ్‌నాయక్,నందిన రేష్,ఉడుగుల యాదగిరి,అంతెర్పుల తిరుపతి,బుర్కవేణు,అంజయ్య ఉన్నారు.

## శ్రీకృష్ణవేణి పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లా డిటిఓ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ప్రతిభ కనబరిచిన బి. మంజునాథ్, బి. బసంత్,డి. హర్షవర్ధన్, ఎం.డి. హుమేరా ,వైష్ణవి,నిత్యశ్రీ, హర్ష, గాయత్రి విద్యార్థులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రశంస పత్రం అందజేసి అభినందించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను డిటిఓ లక్ష్మ ణ్, పాఠశాల ప్రిన్సిపాల్ పల్లె రాజు రెడ్డి విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు,తల్లిదండ్రుల సహకారం వల్లే ఈవిజయాలుసాధ్యమయ్యాయనితెలిపారు.

## ప్రమాదానికి గురైన ఎంఇఒ

**ప్రజాపక్షం/వీర్నపల్లి:**వీర్నపల్లి మండల విద్యాధికారి శ్రీనివాస్ బైక్ ప్రమాదానికి గురయ్యారు. శనివారం గర్జనపల్లి పాఠశాలను సందర్శించిన అనంతరం వన్‌పల్లి గ్రామం ఎంపీపీఎస్ పాఠశాలకు వెళ్లే మార్గ మధ్యలో వట్టివాగులో బైక్ స్కిడ్ అయ్యి ప్రమాదం జరుగగా, సంఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది ప్రాథమిక చికిత్స చేసి, కుడి కాలు ప్యాక్చర్ అయినట్లు నిర్ధారించారు. అనంతరం హస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తునట్లు తెలిపారు.

## విద్యుత్ సమస్యకు అధికారుల పరిష్కారం

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో అధిక లోడ్ తో విద్యుత్ సమస్య ఏర్పడుతుండడంతో మల్లాపూర్ సబ్ డివిజన్ అధికారులు శనివారం పరిష్కారం చూపారు.సమస్య గుర్తించిన సబ్ డివిజన్ ఏడిఈ అమరేందర్ వెనువెంటనే నూతన ట్రాన్స్ఫార్లను ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యకు పరిష్కారాన్ని చూపారు.గ్రామంలో ఉన్న సమస్యను దృష్టికి తీసుకెళ్లగానే స్పందించి పరిష్కరించిన విద్యుత్ శాఖ అధికారులకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోట మాధురి రాజారెడ్డి, ఏఈ వినీత్ రెడ్డి, మాజీ సర్పంచ్ అలిశెట్టి రవి,గ్రామస్తులు,తదితరులు ఉన్నారు.

# ఇండియా కూటమి దిష్టిబొమ్మ దహనం చేసిన బిజెపి శ్రేణులు



**ప్రజాపక్షం/ వేములవాడ :** వేములవాడ పట్టణంలోని నంది కమాన్ కూడలి వద్ద శనివారం ఉద్రిక్తత చోటుచేసుకుంది. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో ఇండియా కూటమి అనుసరిస్తున్న తీరును నిరసిస్తూ, భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్ నేతృత్వంలో తరలివచ్చిన పార్టీ కార్యకర్తలు, ఇండియా కూటమికి వ్యతిరేకంగా భారీ ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్, మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ మాట్లాడుతూ.. దేశంలో మహిళా సాధికారతకు అత్యంత కీలకమైన మహిళా బిల్లును అడ్డుకోవాలని చూడటం శోచనీయమని మండిపడ్డారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించేందుకు కృషి చేస్తుంటే, ప్రతిపక్ష కూటమి అనవసర రాజకీయాలతో అడ్డుతగులుతోందని విమర్శించారు. మహిళా వ్యతిరేక ధోరణిని వీడాలని, లేనిపక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అనంతరం నంది కమాన్ వద్ద ఇండియా కూటమి దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహిళా బిల్లుకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

# మద్యం సేవించి వాహనం నడిపితే జైలు శిక్ష, జరిమానా

### ఎస్‌పి మహేష్ బి.గితే



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** మద్యం సేవించి వాహనం నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే హెచ్చరించారు. మద్యం సేవించి పట్టుబడిన 18 మంది మందు బాబులకు జైలు శిక్ష విధించడం జరిగిందని వివరాలు వెల్లడించారు. సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ల లలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో 20 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడగా వారిని పోలీసులు శనివారం సిరిసిల్ల కోర్టులో హాజరుపరచగా మేజిస్ట్రేట్ ప్రవీణ్ జైలు శిక్షలు,జరిమానాలు విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు ఎస్పీ తెలిపారు. 9 మందికి ఒక రోజు జైలు శిక్ష, ఒక్కొక్కరికి 4000 రూపాయల జరిమాన,7 గురికి రెండు రోజుల జైలు శిక్ష 5000 రూపాయల జరిమానా, ఇద్దరికి మూడు రోజుల జైలు శిక్ష, 5000 జరిమానా,ఇద్దరికి 10,000 రూపాయల జరిమాన విధించినట్లు తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఆరైవ్, ఆ లైవ్ కార్యక్రమంలో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురై కుటుంబాలను రోడ్డున పడేయొద్దని, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల తమతో పాటు ఎదురుగా వచ్చే వారి కుటుంబాల్లో కూడా విషాదం నింపవద్దని హెచ్చరించారు. మద్యం సేవించి కేసుల పలు అయితే భవిష్యత్తులో ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలపై ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలి

### యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లపై సమీక్షలో కలెక్టర్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లపై వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. రైస్ మిల్లర్ల నుంచి ప్రభుత్వ నిబంధనల ప్రకారం బ్యాంక్ గ్యారంటీ తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో టెంట్లు, తాగునీరు, విద్యుత్ వసతి కల్పించాలని, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం వేసే యంత్రాలు అందుబాటులో పెట్టాలని ఆదేశించారు. నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని సూచించారు. కూలీలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని తెలిపారు. రైతులు తాము కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని పిలుపు నిచ్చారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా కేంద్రాలకు తరలించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ఆన్లైన్ ప్రక్రియ, మిల్లుల కేటాయింపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ గీత, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ నరసింహ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, సహకార అధికారి రామకృష్ణ, పాల్గొన్నారు.

# రోడ్ సేఫ్టీ పోటీల విజేతలకు కలెక్టర్ ప్రశంసలు

### సర్టిఫికెట్లు అందించి అభినందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** జాతీయ రహదారి భద్రతా (రోడ్ సేఫ్టీ) మాసోత్సవాల సందర్భంగా భాగంగా వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు. జాతీయ రహదారి భద్రతా (రోడ్ సేఫ్టీ) మాసోత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ, రవాణా శాఖ ఆధ్వర్యంలో ఈ ఏడాది జనవరి 1 వ తేదీ నుంచి 31 వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి కంటి పరీక్షలు చేయించారు. అలాగే జిల్లాలోని పలు విద్యాసంస్థల విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా చర్యలపై వ్యాస రచన, క్విజ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించగా, పలువురు విద్యార్థులు ప్రతిభ చూపారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు. వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మ ణ్ కుమార్, వివిధ పాఠశాలల బాధ్యులు పాల్గొన్నారు.

## గణన సిబ్బందికి శిక్షణ

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో జాతీయ జనాభా గల్గిన 327 పేజీ1 హౌస్ డిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సస్ (హెచ్.ఎల్.ఓ) కార్యక్రమం కోసం ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సుధసూదన్ రెడ్డి మాట్లాడుతూ జనాజ గణన ప్రక్రియ అత్యంత ముఖ్యమైనదని, దానిని అత్యంత జాగ్రత్తగా, ఖచ్చితంగా పూర్తి చేయాల్సిన అవసరం ఉం పేర్కొన్నారు. ఈ నెల 18 నుంచి 21 జరిగే ఈ శిక్షణలో గణన సిబ్బంది పాల్గొని జనాభా గజన నియమాలు పద్ధతులపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. దేశ ప్రణాళిక, అభివృద్ధిలో జనాభా గణన డేటా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, పొందే గణన సిబ్బంది పాల్గొన్నారు.

## భీమేశ్వర స్వామిని దర్శించిన హీరోయిన్ అనన్య నాగళ్ల

**ప్రజాపక్షం/ వేములవాడ:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సినీ హీరోయిన్ అనన్య నాగళ్ల శనివారం దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు ఆమెకు ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డీఈవో భాస్కర శర్మ ఆమెకు లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఇక 'లీసా' సినిమా షూటింగ్‌ను కరీంనగర్‌లో పూర్తి చేసుకున్న సందర్భంగా, చిత్ర యూనిట్ సభ్యులు కూడా ఈ దర్శనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఓ సతీష్ రెడ్డి, వీడియో గ్రాఫర్, డైరెక్టర్ జోహార్, ప్రొడ్యూసర్ చందు, అలాగే ప్రొడ్యూసర్ బీరప్ప నేని శివ పాల్గొన్నారు.

## గాలి వాన బీభత్సం మరిమడ్ల,నిమ్మపల్లి రహదారిపై నిలిచిన రాకపోకలు

**ప్రజాపక్షం/ వేములవాడ – కోనరావుపేట:** కోనరావుపేట మండలంలో ప్రకృతి ప్రకోపించింది. శనివారం కురిసిన భారీ గాలివాన మండలంలోని మరిమడ్ల గ్రామంలో బీభత్సం సృష్టించింది. ఈదురు గాలుల ధాటికి మరిమడ్ల నిమ్మపల్లి ప్రధాన రహదారిపై భారీ వృక్షాలు నేలకొరిగింది రహదారికి ఇరువైపులా ఉన్న పెద్ద చెట్లు ఒక్కసారిగా రోడ్డుపై విరిగిపడటంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనాల రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ప్రధాన రహదారిపై చెట్లు అడ్డంగా పడటంతో రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్ జిల్లాల మధ్య రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. అటు మండల కేంద్రానికి వెళ్లే వాహనాలు కూడా ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాగా, రహదారిపై అడ్డంగా ఉన్న చెట్లను తొలగించి రాకపోకలను పునరుద్ధరించేందుకు స్థానికులు, వాహనదారులు శ్రమిస్తున్నారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

**ప్రజాపక్షం /ముస్తాబాద్:** యూపిఏపాలనలో మహిళల ఆరోగ్యాన్ని, ఆత్మగౌరవాన్ని గాలికొదిలేశారు. నేడు ప్రతిపక్షంలో ఉండి కూడా అదే మహిళా వ్యతిరేక బుద్ధిని కొనసాగిస్తున్నారు అని బిజెపి మండల అధ్యక్షుడుసొల్లా క్రాంతి అన్నారు. 33 శాతం మహిళ రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించిన రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను శనివారం మండల కేంద్రంలో దహనం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సొల్ల క్రాంతికుమార్ మాట్లాడుతూ మహిళలకు చట్టసభల్లో 33 %శాతం రిజర్వేషన్ కల్పించడం చారిత్రాత్మక నిర్ణయమని, ప్రధాని నరేంద్ర మోడీ తీసుకొచ్చిన ఈ బిల్లు మహిళల సాధికారతకు దోహదం చేస్తుందని తెలిపారు. మహిళలను రాజకీయంగా ఎదగనివ్వకుండా అడ్డుకుంటోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మీస సంజీవ్, మండల ప్రధానకార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ,మండల ఉపాధ్యక్షులు గుండవేణి తిరుపతి,బాధ నరేష్, చిట్టినేని శ్రీనివాస్ రావు, చిగురు వెంకన్న, కుడుకల జనార్ధన్, కరెడ్ల రమేష్ రెడ్డి, నర్ర ప్రశాంత్, పున్నం అనిల్, పిట్ల రాజు, కాసారపు రవి, నవీన్, పల్లె తిరుపతి, యాదగిరి, కదిరే తిరుపతి, బీజేపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ మహోత్సవం



**ప్రజాపక్షం/వీర్నపల్లి:**మండల కేంద్రంలోని గర్జనపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంగళ శ్రీనివాస్ ఉద్యోగ విరమణ సందర్భంగా పాఠశాల సిబ్బంది ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఖాజా మొయినుద్దీన్, సిరియా, శేఖర్, తిరుపతి జాదవ్, సిఆర్పీ శ్రీలత, గ్రామ సర్పంచ్ రాకేష్ గౌడ్ తో కలిసి శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి జీవితంలో విరమణ అనేది ఒక మైలురాయి అని, ఉత్తమ ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు మాత్రమే కాకుండా వారిలో ప్రేరణ కలిగించే విధంగా బోధిస్తారని, అలాంటి వారిలో శ్రీనివాస్ ఒకరని, స్థానికంగా నివాసం ఉంటూ విద్యార్థులకు మంచి సేవలందించారని కొనియాడారు. వన్‌పల్లి గ్రామ సర్పంచ్ సాయిలు, వార్డు సభ్యులు ప్రేమలత, అజయ్, వినోద, స్కూల్ డెవలప్‌మెంట్ కమిటీ, ఉపాధ్యాయ సిబ్బంది, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి

**ప్రజాపక్షం/పెద్దపల్లిటౌన్:**పెద్దపల్లి పట్టణం లోని కమాన్ రోడ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ను ప్రైవేట్ కు ధీటుగా అభివృద్ధి చేసేందుకు అన్నివిధాలా సహకరిస్తానని పెద్దపల్లి మున్సిపల్ 29 వ వార్డు కౌన్సిలర్ ఇల్లందుల రజిని అన్నారు. పాఠశాలలో జరిగిన వర్షికోత్సవ కార్యక్రమం లో ముఖ్యతిధిగా పాల్గొని ప్రశాంగించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శించిన నృత్యలు అందరిని ఆకర్శించాయి. అనంతరం కార్యక్రమంలో ముఖ్యతిధిగా పాల్గొన్న కౌన్సిలర్ ఇల్లందుల రజిని కృష్ణమూర్తి ని పాఠశాల ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ జా రాణి,పెద్దపల్లి క్లస్టర్ సిఆర్ పి బాలసాని వెంకటేశం,ఉపాధ్యాయులు శ్యామల, స్రవ ంతి,అనూషతల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## రమేశ్‌కి ఎఐటియుసి నాయకుల శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/పెద్దపల్లి:**సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి), అర్జీ వన్ బ్రాంచి ఆఫీస్ కార్యదర్శి కామ్రేడ్ తొడుపునూరి రమేశ్ కుమార్ 58 వ పుట్టిన రోజు సందర్భంగా శనివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో అర్జీ వన్ బ్రాంచి ఆద్వర్యంలో పుట్టిన రోజు వేడుకల కేక్ ను సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మడ్డి ఎల్లా గౌడ్ కట్ చేయించి రమేశ్ కుమార్ కు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి నందు 1993 లో టైపిస్టుగా చేరి ఆఫీస్ కార్యదర్శి గా మరియు సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు గా ఉంటూ సింగరేణి కార్మిక వర్గానికి మరియు జనగామ డివిజన్ ప్రజలకు సేవలు అందిస్తూ అందరి అభిమానాన్ని చూరగొన్నారని ఆయన పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి కామ్రేడ్ రంగు శ్రీను, సహాయ కార్యదర్శి కామ్రేడ్ మాదన మహేష్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ గోసిక మోహన్, ఉపాధ్యక్షులు బోగ సతీష్ బాబు, నాయకులు దొంత సాయన్న, కారంపూరి వెంకన్న, దాసరి శ్రీనివాస్,అజీం, వినయ్ కుమార్, ఏ.వి.ఎస్ ప్రకాశ్ తదితరులు పాల్గొని రమేశ్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రమేశ్ కుమార్ మాట్లాడుతూ నా పుట్టిన రోజు సందర్భంగా జన్మదిన వేడుకలు జరిపి శుభాకాంక్షలు తెలిపిన ఏఐటియుసి, సిపిఐ నాయకులకు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరి

**ప్రజాపక్షం/ధర్మపురి :** ద్విచక్రవాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ధర్మపురి ఎస్సై మహేష్ వాహనదారులకు సూచించారు.అరైవ్ అలైవ్ వారోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం పట్టణంలో హెల్మెట్ ధరించి వాహనాలు నడుపుతున్న పలువురు వాహనదారులకు చాక్లెట్లు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చు అని తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య కానిస్టేబుల్ లు రమేష్ నాయక్,రణధీర్, మహేష్ యాదవ్, పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డి సభను సక్సెస్ చేయాలి

### కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు



**ప్రజాపక్షం/కరీంనగర్:**ఈనెల 20వ తేదీ సోమవారం కాటారం లో జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ కార్పొరేటర్లు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సీఎం సభను గ్రాండ్ సక్సెస్ చేయాలని కోరారు. శనివారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ, ఈ నెల 20వ తేదీన సోమవారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి మేడిగడ్డ కాళేశ్వరం ప్రాజెక్టులను సందర్శిస్తారని తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తో కలిసి ముఖ్యమం త్రి రైతుల కోసం రెండో విడత రైతు భరోసా నిధులను వి డుదల చేస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ హిరంగ సభకు కరీంనగర్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, సర్పంచులు ప్రజాప్రతినిధులు మాజీ కౌన్సిలర్లు కార్పొరేటర్లు కా ర్యకర్తలు అన్ని విభాగాల కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని రాజేందర్ రావు కోరారు. 200 వాహనాల ద్వారా కార్యకర్తలు నాయకులను తరలించేందుకుసమాయత్తమవుతున్నట్లురాజేందర్‌రావుపేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం

**ప్రజాపక్షం/గంగాధర:**పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ అనుసరించిన వైఖరిని వ్యతిరేకిస్తూ శనివారం గంగాధర మండలం మధురానగర్ చౌరస్తా వద్ద జాతీయ రహదారి వద్ద బిజెపి మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్ ఆద్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సంధర్భంగా కాంగ్రెస్ దిష్టిబొమ్మను దహనం చేసి కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సంధర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్ మాట్లాడుతూ మహిళల హక్కులు, సాధికారతకు కాంగ్రెస్ పార్టీ అడ్డంకిగా వ్యవహరిస్తోందని విమర్శించారు. పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీ మహిళల అభివృద్ధి , సాధికారతపై నమ్మకద్రోహం చేసిందన్నారు. బిజెపి ప్రభుత్వం మహిళా సాధికారత కోసం తీసుకువచ్చిన ఈ కీలక బిల్లును వ్యతిరేకించడం ద్వారా కాంగ్రెస్ మహిళా వ్యతిరేక వైఖరి బహిర్గతమైందని తెలిపారు. రాబోయే రోజుల్లో మహిళలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షులు కోల అశోక్, బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి శశిధర్ రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి మల్యాల



వినయ్ సాగర్, కిసాన్ మోర్చా నాయకులు సుద్దాల రవీందర్ రెడ్డి, పెంచాల రాములు, ఆకుల మనోహర్, మండల ఉపాధ్యక్షులు గంకిడి చంద్రారెడ్డి, బొమ్మకంటి రాజిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిలు రేండ్ల శ్రీనివాస్, తాళ్ల రాజశేఖర్, మండల నాయకులు గాలిపెల్లి శ్రీనివాస్, పృథ్వీధర్ గౌడ్, జోగు అజయ్, హర్ష రాజు, వెంకట్ రెడ్డి, రావుల సత్యనారాయణ, సర్వ వినోద్, బత్తిని శ్రీధర్ గౌడ్, బిజెవైఎం మండల అధ్యక్షులు దయ్యాల ప్రణయ్, వోడ్నాల రాజు, గరిగంటి సుమన్, తుమ్ కరుణాకర్, చిందం ఆంజనేయులు, బండ అనిల్, దుబ్బాసి బాలు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# లివర్ సమస్యలకు ఆల్కహాల్ ఒక్కటే కారణం కాదు

### లివర్ డే సందర్భంగా మెడికవర్‌లో అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:**లివర్ సమస్యలు కేవలం ఆల్కహాల్‌తోనే వస్తాయనే అపోహ ప్రజల్లో ఉందని, ఆల్కహాల్ ఒక్కటే కారణం కాదని.. అనేక కారణాలతో లివర్ డ్యామేజీ అవుతుందని మెడికవర్ వైద్యులు అన్నారు. వరల్డ్ లివర్ డేను పురస్కరించుకుని శనివారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో వైద్యులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా వైద్యులు మాట్లాడుతూ రెగ్యులర్‌గా ఆల్కహాల్ సేవించడం వల్ల స్లోగా లివర్ డ్యామేజ్ అయ్యే ప్రమాదం ఉందన్నారు. కల్తీ ఆహారం, కల్తీ నూనెల కారణంగా లివర్ డ్యామేజీ అయ్యే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. కోవిడ్ తర్వాత శరీరంలో ఏ చిన్న సమస్య వచ్చినా చాలా మంది వెంటనే పారాసిటమాల్ మాత్రలను ఆశ్రయిస్తున్నారని, తాత్కాలిక ఉపశమనం ఇచ్చే ఈ మందులు, చాలా మందికి రోజువారీ అలవాటుగా మారి పోతున్నాయన్నారు. పారాసిటామల్ డోస్ ఎక్కువైనా లివర్‌పై ప్రభావం చూపుతుందన్నారు. అయితే వైద్యుల పర్యవేక్షణ లేకుండా దీర్ఘకాలం ఏ మందులు వాడినా ఆరోగ్యానికి హానికరమేనని సూచించారు. నిరంతర అలసట, కండరాల క్రాంప్స్, తల తిరగడం, గుండె దడ, చేతులు లేదా కాళ్లలో మొద్దుబారడం, జుట్టు రాలడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. కడుపు ఆరోగ్యాన్ని కాపాడితే లివర్ ఆరోగ్యాన్ని సైతం కాపాడినట్లే అన్నారు. కొన్ని క్యాన్సర్ల వల్ల లివర్ డ్యామేజీ అయ్యే ప్రమాదం ఉందని, చెట్ల మందులు, పసర్లను నమ్ముకుని ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు. వ్యాధిని ముందుగా గుర్తిస్తే నివారణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఒబెసిటీ కారణంగా ఫ్యాటిలివర్ సమస్యలు ఎక్కువగా పెరుగుతున్నాయని, ప్యాటిలివర్ చికిత్స సాధ్యమేనని వెల్లడించారు. శరీరంలో అత్యంత కీలకమైన అవయంగా లివర్ పనిచేస్తుందని, లివర్‌ను కాపాడుకుంటేనే ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చన్నారు. మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆద్వర్యంలో జరిగిన ఈ అవగాహన సదస్సులో ఆసుపత్రి మెడికల్ గ్యాస్ట్రో డాక్టర్ ప్రణీత్, సర్జికల్ గ్యాస్ట్రో డా.దిలీప్ రెడ్డి, జనరల్ సర్జన్ డా.తాహా, అనెస్తీషియా డా.వినయ్, క్రిటికల్ కేర్ డా.ఉపేందర్ రెడ్డి, సూపరింటెంట్ డా.ప్రియాంక, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్ తదితరులున్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**ప్రజాపక్షం/ముత్తారం :** రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ముత్తారం మండలంకేషనపల్లి గ్రామానికి చెందిన షేరు రాయమల్లు కి పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం,సర్పంచ్ పెగడ తిరుమల కుమార్ చేతుల మీదుగా లబ్ధిదారునికి 19000 వేల రూపాయల చెక్కు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, సర్పంచ్ పెగడ తిరుమల కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు అల్లం కుమారస్వామి,కేషనపల్లి సర్పంచ్ పెగడ తిరుమలకుమార్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బక్కతట్ల వినీత్ ,కేషనపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్,ఉప సర్పంచ్ సింగనవేన సదయ్య,సింగనవేన సమ్మయ్య, ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షులు కొల విజయ్ గౌడ్,పార్టీ నాగుల శంకర్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ మహిళ కళాశాల చైర్మన్‌కు ఘన సన్మానం

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:**శాతవాహన విశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యునిగా వి.రవీందర్‌రెడ్డి ఎన్నిక సంధర్భంగా అల్ఫోర్స్ మహిళా డిగ్రీ పిజి కళాశాలలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి పలువురు ప్రముఖులు, శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని వివిధ కళాశాలల యాజమాన్యం, అల్ఫోర్స్ కళాశాల బోధనా,బోధనేతర సిబ్బంది, విధ్యార్థులు, సూర్యనగర్ కాలనీ వాసులు హాజరై వి.రవీందర్ రెడ్డిని అభినందించి సన్మానించారు. వారి సేవలు, విద్యారంగానికి చేసిన విశేష కృషి, నాయకత్వ లక్షణాలను ప్రశంసించారు. వి.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ శాతవాహన విశ్వవిద్యాలయానికి నాక్ గుర్తింపు సాధించేందుకు తాను పూర్తిస్థాయిలో ప్రయత్నిస్తానని, ఆ దిశగా అవసరమైన చర్యలకు మద్దతు ఇస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్య, విశ్వవిద్యాలయం సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు దన్యవాదాలు తెలియజేశారు.

## కరీంనగర్‌లో 'లీసా' మూవీ షూటింగ్ సందడి

**ప్రజాపక్షం/కరీంనగర్:**థ్రిల్లర్ జానర్‌లో రూపొందుతున్న లీసా చిత్ర బృందం కరీంనగర్‌లో సందడి చేస్తోంది. ఈ చిత్రానికి సంబంధించిన మొదటి షెడ్యూల్ కర్ణాటక రాష్ట్రంలోని మైసూర్ లో విజయవంతంగా చేసుకొని, చిత్ర బృందం రెండో షెడ్యూల్ కోసం కరీంనగర్‌కు చేరుకుంది. నగరంలోని పలు లోకేషన్లలో షూటింగ్ ను చేస్తున్నారు. ఈ చిత్రంలో హీరోయిన్‌గా "వకీల్ సాబ్" మూవీ ద్వారా గుర్తింపు పొందిన అనన్య నాగల్ల నటిస్తున్నారు. నిర్మాతలుగా వెంకట్ రెడ్డి దుగ్గిరెడ్డి,రామకృష్ణ వ్యవహరిస్తున్నారు. కోప్రొడ్యూసర్‌గా, స్క్రీన్‌ప్లే ,సినిమాటోగ్రఫీ (డిఓపి) బాధ్యతలను సతీష్ రెడ్డి మాసం నిర్వహిస్తున్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ పులి రాకేష్ గౌడ్ లైన్ ప్రొడ్యూసర్ శ్రవణ్ బోనాల అండ్ శ్రీపతి బండ్ల, దర్శకత్వం జవహర్ రాజు వహిస్తున్నారు. థ్రిల్లర్ నేపథ్యంతో రూపొందుతున్న ఈ సినిమా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందిస్తుందని చిత్ర యూనిట్ వెల్లడించింది.

## వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:**ప్రస్తుత కాలంలో విధ్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుని ఉన్నతంగా ఎదగాలని మానేరు విద్యాసంస్థల చైర్మన్ కడారి అనంతరెడ్డి అన్నారు. శనివారం విధ్యార్థుల సమ్మేటివ్ 2 పరీక్షలు ముగియడంతో ఉదయం విధ్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. విధ్యార్థుల విద్యా ప్రగతిని ప్రశంసిస్తూ సంవత్సరమంతా కష్టపడి చదివినందుకు అభినందనలు తెలిపారు. క్రమశిక్షణతో జీవించడం, సమయాన్ని విలువైన పనులకు వినియోగించడం, కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడం, పుస్తక పఠనం అలవాటు చేసుకోవడ వంటి అంశాలపై దృష్టి పెట్టాలని విధ్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, క్రీడల్లో పాల్గొనడం, కుటుంబ సభ్యులతో సమయం గడపడం ద్వారా మానసిక ప్రశాంతతను పొందాలని సూచించారు. వినోదంతో పాటు వ్యక్తిత్వ వికాసం సాధించేలా సమతుల్యత పాటించడం అవసరమని పేర్కొన్నారు. కొత్త విద్యాసంవత్సరానికి సరికొత్త ఉత్సాహంతో కొత్త లక్ష్యాలతో తిరిగి రావాలని ప్రోత్సహించారు. ఈ నెల 23న విధ్యార్థుల ప్రగతి పత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు. విధ్యార్థులు నృత్యాలు చేస్తూ సందడి చేశారు. డైరెక్టర్ కడారి సునీత రెడ్డి, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, ఇంచార్జిలు, కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## ధర్మపురి పట్టణ ముస్లీం కమిటీ అధ్యక్షుడిగా షబ్బీర్

**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణ ముస్లీం మైనారిటీ కమిటీ అధ్యక్షుడిగా మొహమ్మద్ షబ్బీర్ ఎన్నికయ్యారు.స్థానిక జామా మసీదులో శుక్రవారం సాయంత్రం జరిగిన కమిటీ సదర్ ఎన్నికల్లో మొత్తం 358 ఓట్లు పోలవ్వగా మొహమ్మద్ షబ్బీర్ కు 224 ఓట్లు,ప్రత్యర్థి షేక్ జైనుద్దీన్ కు 132 ఓట్లు వచ్చాయి.2 ఓట్లు చెల్లలేదు.ధీంతో 92 ఓట్ల మెజారిటీతో షబ్బీర్ విజయం సాదించినట్లు ఎన్నికల అడ్ హక్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ యూసుఫ్,కార్యదర్శి రఫియోద్దీన్ ప్రకటించారు.ఈ సందర్భంగా షబ్బీర్ మాట్లాడుతూ ముస్లీం మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.కమ్యూనిటీ బలోపేతానికి ఐక్యంగా ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు.తన గెలుపుకై కృషిచేసిన మద్దతుదారులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం షబ్బీర్ మద్దతుదారులు స్థానిక నందీచౌక్ వద్ద టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో క్లిష్టమైన సర్జరీలు

## సూపరిండెంట్ డాక్టర్ కే శ్రీధర్ వెల్లడి

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** పేదలకు పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో క్లిష్టమైన వైద్య సేవలను నిర్వహిస్తున్నామని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కే శ్రీధర్ తెలిపారు. శని వారం రోజున పెద్దపల్లి కి చెందిన 14 ఏళ్ల బాలుడు వారం క్రితం కరీంనగర్ లో రోడ్డు ప్రమాదంలో గాయాల పాల య్యాడు. వెంటనే కరీంనగర్ స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలోకి వెళ్ళగా ఇది అత్యంత క్లిష్టమైన సర్జరీ మరియు దానికి ఖర్చు ఎక్కువగా అవుతుందని చెప్పడం తో పేషంటు తల్లి దండ్రులు వారం తరువాత ఏమీ చేయని స్థితిలో పెద్దపల్లి మాత శిశు ఆసుపత్రి సూపరింటెండెంట్ ను కలిసి వారి సమస్య ను వివరించారు.వెంటనే ఆసుపత్రి సూపరిండెంట్ స్పందించి ఆర్థో సర్జన్స్ కి ఆ బాలుడి ని చూపించడం జరి గింది. డాక్టర్లు చూడగా ఆ బాలుడి కుడి టిబియా (మోకాలి ఎముక) యొక్క వెనుకమధ్య భాగంలో తుక్కు తుక్కుగా విడిపోయిన అవల్షన్ ఫ్రాక్చర్ ఉండటం, అలాగే కుడి మోకాలి అంతర్గత గాయాలు ఉన్నట్లు గమనించారు.ఆ బాలుడికి కార్పోరేట్ ఆసుపత్రిలో చేసే ఖరీదైన టైటానియం స్క్రూలతో క్లిష్టమైన శస్త్ర చికిత్స అగు ఎముకను సరిచేసే ఓపెన్ రిడక్షన్ అండ్ ఇంటర్నల్ ఫిక్సేషన్ (ORIF) చేసి రక్షించారు.ఈ శస్త్రచికిత్సలో డాక్టర్ కుమార్ గౌడ్ సీని యర్ ఆర్థోపెడిక్ సర్జన్, డాక్టర్ వినయ్ కుమార్ ఆర్థోపెడిక్ సర్జన్, అనేస్థేషియా డాక్టర్ రామం పాల్గొన్నారు. ఈ విజ యవంతమైన శస్త్రచికిత్సలో పాల్గొన్న వైద్య బృందాన్ని, ఓటీ సిబ్బందిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా అని మాట్లాడుతూ ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న నవజాత శిశు కేంద్రం సేవలు, 2 డి ఎకో సేవలు, ఆధునిక పరిజ్ఞానంతో కూడిన లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు, యూరాలజీ సేవలు మరియు రూట్ కెనాల్ సేవ లను ఉపయోగించుకోవాలని, మరియు ఈ సేవలలో ఏవైనా ఇబ్బందులు ఎదురైనచో నేరుగా తనను కలవాలని, పేషెంట్ హాస్పిటల్ లో ఉన్న సమయం లో సానిటేషన్ గురించి గాని, వాష్ రూమ్ శుభ్రత గురించి గాని ఎవరైనా డబ్బులు అడిగినా గాని మరియు ఏ ఇతర సమస్య ఉన్నా కూడా నర్సింగ్ సూపరింటెండెంట్ ని గాని, RMOని, గాని కలవాలని లేని యెడల ఫిర్యాదులను కంప్లైంట్ బాక్స్ లో ఇవ్వాలని, వారి సమస్యని వెంటనే పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తామనీ,ప్రభుత్వ ఆసుపత్రి లో అన్ని రక ముల సేవలు ఉచితం ఎవ్వరికి లంచం ఇవ్వరాదని తెలి యచేసారు.

# కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం

**ప్రజాపక్షం/గంగాధర:** పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ అనుసరించిన వైఖరిని వ్యతిరేకిస్తూ శని వారం గంగాధర మండలం మధురానగర్ చౌరస్తా వద్ద జాతీయ రహదారి వద్ద బిజెపి మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ దిష్టిబొమ్మను దహనం చేసి కాంగ్రె స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్ మాట్లాడుతూ మహిళల హక్కులు, సాధికారతకు కాంగ్రెస్ పార్టీ అడ్డం కిగా వ్యవహరిస్తోందని విమర్శించారు. పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీ మహిళల అభివృద్ధి , సాధికారతపై నమ్మకద్రోహం చేసిందన్నారు. బిజెపి ప్రభుత్వం మహిళా సాధికారత కోసం తీసుకువచ్చిన ఈ కీలక బిల్లును వ్యతిరే కించడం ద్వారా కాంగ్రెస్ మహిళా వ్యతిరేక వైఖరి బహిర్గ తమైందని తెలిపారు. రాబోయే రోజుల్లో మహిళలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షులు కోల అశోక్, బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి శశిధర్ రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ సాగర్, కిసాన్ మోర్చా నాయకులు ,మండల ఉపాధ్యక్షులు గంకిడి చంద్రారెడ్డి, బొమ్మకంటి రాజిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు రేండ్ల శ్రీనివాస్, తాళ్ల రాజశేఖర్, మండల నాయకులు ,బిజెవైఎం మండల అధ్యక్షులు తుమ్ కరుణా కర్, చిందం ఆంజనేయులు, బండ అనిల్, దుబ్బాసి బాలు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాలాలో చెత్త వేస్తే భారీ జరిమానాలు

**ప్రజాపక్షం/పెద్దపల్లి:** నాలాలో ప్రజలు చెత్త వేయకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, చెత్త వేసే వా రిని గుర్తించి జరిమానాలు విధించాలని రామగుండం మే యర్ మహంకాళి స్వామి అన్నారు. శనివారం రోజునరా మగుండం కార్పొరేషన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ లో భాగంగా 41వ డివిజన్లో కార్పొరేటర్ మార్కపురం సూర్య నేతృత్వంలో మేయర్ డిప్యూటీ మేయర్ మున్సిపల్ అధికారులంతా ప ర్యటనలో భాగంగా రామగుండం పరిశుభ్రంగా ఉంచాలని ప్రతిరోజు ఉదయం డివిజన్ల బాటపడుతూ ప్రధాన నాళాల తో పాటు డివిజన్లో ఉన్న శానిటేషన్ సమస్యలకు పరిష్కారా న్ని చూపిస్తున్నారు.ఈ సందర్భంగా మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్ లోని 41 వ డివిజన్ ప్రజలకు నాళాలు చెత్త వేయకూడదని వేసిన వా రికి 500 రూపాయలు జరిమానా విధించడం జరుగుతుం దనీ, గత పది సంవత్సరాలుగా ఎన్నడూ లేని విధంగా శా నిటేషన్ వ్యవస్థ పై ప్రత్యేక దృష్టి సారించి రామగుండంలో నాలాల శుద్ధి కార్యక్రమాన్ని చేస్తున్నామని దీనికి కార్పొరే



షన్ ప్రజలందరూ సహకరించాలని కోరారు.రామగుండం పునర్నిర్మాణంలో రామగుండం అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి నాలాలో చెత్త వేయకుండా ఇత రులు కూడా వేయకుండా బాధ్యత తీసుకోవాలని, రామ గుండం కార్పొరేషన్ ఒక అందమైన నగరంగా తీర్చిదిద్దడా నికి ప్రయత్నం చేస్తున్నానని అన్నారు.డివిజన్ అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరిస్తానని మాట ఇచ్చారు. ఈ కార్య క్రమంలో డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య ,డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి, కార్పొరేటర్లు మున్సిపల్ అధికా రులు,తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు బడుల్లోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** సర్కార్ బడుల్లోనే చదు వుకోవడం ద్వారా విద్యార్థులకు బంగారు భవి ష్యత్తు లభిస్తుందని రాఘవపేట గ్రామ సర్పంచ్ తోట శ్రీనివాస్ మండల విద్యా అధికారి దామోదర్ రెడ్డి అన్నారు.ఈ మేరకు శనివారం ముందస్తు బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలల విశిష్ట తను తల్లిదండ్రులకు వివరిస్తూ విద్యార్థుల నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమయ్యే సౌకర్యాలను ప్రభుత్వం అందించనున్నట్లు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్



మద్దెల నరసయ్య,మాజీ ఉపసర్పంచ్ అమీనుద్దీన్, ప్రధానో పాధ్యాయుడు నారాయణ ,ఉపాధ్యాయుడు జగదీశ్వర్ ,రాజశేఖర్, తదితరులున్నారు.

# క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

**ప్రజాపక్షం /కొడిమ్యాల :** వేసవి కాలంలో వివిధ మండల స్థాయి, జిల్లా స్థాయి క్రీడా టోర్నమెంట్లు ఘనంగా జరుగుతున్న సంద ర్భంలో, తీర్మాలాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు, యువతా సంక్షేమ కార్యకర్త వొడ్నాల రాజు ఒక ముఖ్యమైన బాధ్యతను చేపట్టారు. యువ తలో క్రీడా ఆసక్తి,పోటీతత్వం,శారీరక ధృఢ త్వాన్ని పెంపొందించేందుకు 22 టీషర్ట్‌లను స్పాన్సర్ చేశారు.ఈ టీషర్ట్‌లు మండల,జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనే యువకులకు, ముఖ్యంగా తీర్మాలాపూర్ యువతకు యూనిఫాం రూపంలో అందించారు వొడ్నాల రాజు మాట్లాడుతూ, ఇప్పటి యువత మొబైల్, సోషల్ మీడియా, మద్యం, డ్రగ్స్ వంటివి చెడుబాటపడుతు న్నారు.వీటినుంచి దూరం చేసి, క్రీడల్లో మునిగి పోయేలా చేయాలని. క్రీడలు శారీ రక ఆరోగ్యం, మానసిక శక్తి, బృంద సహకా రాన్ని పెంచుతాయని. ఈ స్పాన్సర్‌షిప్ ద్వారా యువత అన్ని క్రీడా రంగాల్లోనూ క్రికెట్, వోలీబాల్, కబడ్డీ, అథ్లెటిక్స్ ముందుకు సాగి, సమాజానికి మేధావులు, చాంపియన్లుగా ఎదగాలని ఆశిస్తున్నాను అని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమం లో క్రీడాకారులు పాల్గొన్నారు.

## శాతవాహన విశ్వవిద్యాలయం ఇసి సభ్యురాలిగా ఏలేటి కవిత

**ప్రజాపక్షం /కొడిమ్యాల :** మండలం డబ్బు తిమ్మాయపల్లి గ్రామానికి చెందిన ఏలేటి కవిత కమలాకర్ రెడ్డి శాతవాహన విశ్వవి ద్యాలయం ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (ఈసీ) సభ్యురాలిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలి పారు. విశ్వవిద్యాలయం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కవిత పేర్కొన్నారు.

## బాధిత కుటుంబాలకు మంత్రి అడ్లూరి పరిహారం



**ప్రజాపక్షం/ధర్మపురి :** విద్యుత్ ప్రమా దంలో మరణించిన బాధిత కుటుంబాలకు రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం చెక్కు లను అందజేశారు. జగిత్యాల జిల్లా ధర్మ పురి మండలం రాయపట్నం గ్రామానికి చెందిన గటిక చిన్నయ్య మూడు సంవత్స రాల క్రితం విద్యుత్ షాక్ తో మరణించగా చిన్నయ్య భార్య గటిక అమ్మాయికి రూ. 5 లక్షల పరిహార చెక్కును రాయపట్నం గ్రామ పంచాయతీ వద్ద జరిగిన కార్యక్రమంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ అందజేశారు.అదే విధంగా వెల్గటూర్ మండలం కోటిలింగాల గ్రామానికి చెందిన రాపాక మహేందర్ గేదె విద్యుత్ షాక్ తో మరణించడంతో ప్రభుత్వం తరపున రూ 40 వేల పరిహా రాన్ని మంత్రి లక్ష్మణ్ కుమార్ అందజే శారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, జగిత్యాల జిల్లా ట్రాన్స్ కో ఎస్ఈ సుదర్శనం, డీఈ గంగారాం,గ్రామ సర్పంచ్ మొగిలి తదిత రులు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక అభివృద్ధికి తొలి అడుగు

## మెట్‌పల్లిలో సిసి రోడ్డు పనుల ప్రారంభం



**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** పట్టణంలోని వెల్లుల్ల రోడ్డు స్మశాన వాటిక ముందు నూతనసిసి రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ మైలా రపు లింబాద్రి కొబ్బరికాయ కొట్టి శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ, పురపాలక సంఘం జనరల్ ఫండ్ నుండి ఈ సీసీ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభిం చామని తెలిపారు. స్మశాన వాటిక అభివృద్ధికి నూతన పాలక మండలి సభ్యులందరి సహకారంతో సమగ్ర చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే ఎండాకాలంలో ప్రజలకు నీటి ఎద్దడి సమస్యలు లేకుండా ప్రత్యేక చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్ర మంలో వార్డు కౌన్సిలర్ బొడ్ల ఆనంద్, నాయకులు ధర్మపురి వేణు, జక్కం బాబు, దీకొండ విష్ణు, డిఈ నాగేశ్వరరావు, ఏఈ దీపక్, మైలా రపు రాము,తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై అవగాహన

**ప్రజాపక్షం / కొడిమ్యాల :** మండలం తిప్పాయపల్లి గ్రామపంచా యతీ ఆవరణలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. సూపర్వైజర్ సుధారాణి మాట్లాడుతూ 18 ఏళ్లు నిండని బాలి కకు, 21 ఏళ్లు నిండని బాలుడికి వివాహం చేయడం చట్టవిరుద్ధమని తెలిపారు. అలాంటి వివాహాలు నిర్వహించిన వారికి రెండు సంవత్స రాల జైలు శిక్షతో పాటు రూ.1 లక్ష జరిమానా విధిస్తారని చెప్పారు. సఖి కేంద్రం కౌన్సిలర్ గౌతమి బాల్య వివాహాల వల్ల కలిగే దుష్ప్రభా వాలు, బాల్య వివాహాల నిరోధక చట్టం2006పై వివరించారు. అలాగే 1098, 181, 1930, 14567, 100 వంటి టోల్ ఫ్రీ నెంబ ర్లపై అవగాహన కల్పించారు.సందర్భంగా పోషణ పక్వాడా సంద ర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ ల్యాగల రాజేశం, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మహిళా సంఘాల ప్రతిని ధులు, గ్రామస్తులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# వాసవీ ముక్తిధాం అభివృద్ధికి చర్యలు

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** పట్టణంలోని హిందూ స్మశాన వాటిక పక్కన ఉన్న వాసవీ ముక్తిధాం పరిసరాలను మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన అధికా రులను వెంట తీసుకుని పరిసరాలను శుభ్రం చేయాలని ఆదేశించా రు. అలాగే ముక్తిధాం వద్ద ఇనుప గేట్ ఏర్పాటు చేయడం, పరారీ గో డ (కంపౌండ్ వాల్) నిర్మాణం చేపట్టాలని సూచించారు.ప్రజలకు మె రుగైన సౌకర్యాలు కల్పించే దిశగా అవసరమైన అన్ని చర్యలు తీసు కుంటామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మెట్‌ప ల్లి ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు,మున్సిపల్ డీ ఇనాగేశ్వరరావు,ఏఈ,ప్రజా ప్రతినిధులు,నాయకులు,పాల్గొన్నారు.

# పేద మహిళ ఇంటి నిర్మాణానికి పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/ధర్మపురి :** జగి త్యాల జిల్లా ధర్మపురి మండ లం కమలాపూర్ గ్రామానికి చెందిన లింగంపల్లి లక్ష్మీ అనే నిరుపేద మహిళ కుటుంబా నికి ఎన్నారై సాయం ద్వారా నిర్మించనున్న నూతన గృహా



నికి శనివారం సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ పనులను ప్రారంభించారు. లింగంపల్లి లక్ష్మి తన భర్త గంగాధర్ మరణించ డంతో ఇద్దరు పిల్లలతో కలిసి నివాసం ఉంటోంది. వీరికి ఇల్లు లేకపో వడంతో ఇబ్బందులు పడుతున్నారు.అమెరికాలో స్థిరపడిన జగిత్యాల సత్యసాయి అభయ హస్తం సభ్యులైన నూనె శివకుమార్ శ్రీదేవి దంప తుల కూతుళ్లు సంహిత,అమూల్యలు ఓ పేద కుటుంబానికి ఇల్లు నిర్మించి ఇవ్వడానికి ముందుకు వచ్చి రమేష్ ను ఫోన్ ద్వారా సంప్ర దించారు.దాంతో ఎన్నారై కి చెందిన అక్కాచెల్లెళ్ల ఆర్థిక సహకారంతో నూతన గృహ నిర్మాణం కోసం పనులను ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ తిరుపతి, నాయకులు సుధాకర్, భూమన్న,ప్రశాంత్,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

**ప్రజాపక్షం/పిట్లం:** తెలంగాణ ప్రభుత్వ సూచనల ప్రకారం 99 రోజుల కార్యక్రమంలో భాగంగా 6వ రోజు శనివారం పిట్లం ఎస్సై బి.ఆంజనేయులు ఆధ్వర్యంలో రుద్రా టీ పాయింట్ వద్ద అరైజ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెల్మెట్ వినియోగాన్ని ప్రోత్సాహించేందుకు ప్రత్యేకంగా హెల్మెట్ ధరించిన వాహనదారులకు గులాబీలు అందించారు. హెల్మెట్ ధరించని వారికి చెవిలో గులాబీ పువ్వు పెట్టి కౌన్సిలింగ్ ఇచ్చారు. స్కూల్ పరిసరాల్లో, స్కూల్ జోన్ మార్కింగ్స్ చేయాలని, జీబ్రా క్రాసింగ్లు ఏర్పాటుస్పీడ్ లిమిట్ బోర్డులు ఏర్పాటు చేయడం అంశాలపై సూచనలిచ్చారు.

## బుడగజంగం కాలనీలో బోరుబావి తవ్వకం

**ప్రజాపక్షం/పిట్లం:** పిట్లం మండలకేంద్రంలోని బుడగజంగం కాలనీలో ప్రజల నీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని గ్రామ సర్పంచు శేఖర్ శనివారం బోరుబావి తవ్వకాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో తాగునీటి ఎద్దడి కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచు అవేజ్బేగ్, కార్యదర్శి బలరాం, వార్డు సభ్యుడు రాజు, నాయకులు మోహన్‌రెడ్డి, మోయిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యుమరేటర్లకు శిక్షణ

**ప్రజాపక్షం/పిట్లం:** పిట్లం మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో హౌస్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సస్‌పై ఎన్యుమరేటర్లకు శనివారం శిక్షణనిచ్చారు. ఇందులో భాగంగా సంజీవ్, ప్రవీణ్, భాస్కర్ లు సర్వే నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎన్యుమరేటర్లకు అవగాహన కల్పించారు. గణాంకాలు పక్కాగా నిర్వహించాలని, మూడు రోజుల పాటు ఈ శిక్షణలో గణన ప్రక్రియపై సంపూర్ణ అవగాహన కల్పిస్తామన్నారు.

## పెచ్చులూడిన కొత్త రోడ్డు

### వారం తిరగకముందే నాణ్యత వెల్లడి

**ప్రజాపక్షం / రెబ్బెన :** ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం నారాయణపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో నారాయణపూర్ నుండి పైకైజిగూడ వరకు నిర్మించిన రోడ్డు వారం తిరగకముందే పెచ్చులు ఊడిపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సుమారు 40 ఏళ్లుగా రోడ్డు సౌకర్యం లేక నానా అవస్థలు పడ్డ ప్రజలు, ఎట్టకేలకు మార్గం మంజూరై పనులు పూర్తి కావడంతో రాకపోకల కష్టాలు తీరుతాయని ఆశించారు. అయితే కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల నిర్మాణంలో నాణ్యత కొరవడటంతో వేసిన కొద్ది రోజులకే రోడ్డు దెబ్బతింది. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే రోడ్డు ఎక్కడికక్కడ ఊడిపోతోందని, దీనివల్ల ప్రభుత్వ ధనం దుర్వినియోగం అవుతోందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం పదేపదే హెచ్చరిస్తున్నా కొంతమంది కాంట్రాక్టర్ల తీరు మారడం లేదని, కేవలం జేబులు నింపుకోవడమే ధ్యేయంగా పనులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాబోయే వర్షాకాలంలో ఈ రోడ్డు పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి నాణ్యతలేని పనులు చేసిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని, పటిష్టమైన రోడ్డు నిర్మించేలా చూడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా ప్రారంభమైన వైశాఖమాస ఉత్సవాలు

### కన్యకాపరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల విశ్వనాథ ఆలయంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శనివారం వైశాఖమాస ఉత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. తెల్లవారు జాము నుండే వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రతేక అర్చనలు, సామూహిక పూజ కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు వామనభట్ల బాలకృష్ణ అయ్యగారు మంచిర్యాల వాసవిక్లబ్స్ నాయకుల సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవిక్లబ్స్ ఇంటర్నేషనల్ అధికారులు ముక్తా శ్రీనివాస్, కటుకం హరీష్, గవర్నర్ పుల్లూరి బాల మోహన్ మాట్లాడుతూ, మంచిర్యాల పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి వైశాఖమాస ఉత్సవాలను ఈ నెల 18వ తేదీ నుండి నెల రోజుల పాటు మే 16వ తేదీ వరకు అమ్మవారికి వివిధ రకాల ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఇందులో భాగంగా ప్రతీ రోజు ఉదయం 8.30 గంటలకు అమ్మవారి నిత్యపూజా కార్యక్రమాలు, 9 గంటలకు అమ్మవారి ఉత్సవమూర్తికి అభిషేకం, కుంకుమార్చనలు నిర్వహించడంతో పాటు ప్రతీ శుక్రవారం సాయంత్రం ఆరున్నర గంటలకు ఊంజలిసేవ, ఈ నెల 26వ తేదీన అమ్మవారి జయంతి సందర్భంగా ఉదయం నుండి పెద్ద ఎత్తున మహిళలచే కుంకుమపూజలు నిర్వహించి సాయంత్రం మంచిర్యాల పట్టణంలో భారీ శోభా యాత్రను నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే మే 1వ తేదీన శాకాంబరి ఉత్సవాలు, 16వ తేదీన పుష్పార్చన, ఊంజలి సేవ, చందనగోష్టి, సుహాసిని పూజలను చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రత్యేక ఉత్సవాలలో భాగంగా ప్రతీ రోజు సాయంత్రం ఆలయంలో మంచిర్యాల వాసవి వనిత క్లబ్, లలిత సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలు లలిత పారాయణం, వాసవిమాత పారాయణం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మొదటి రోజు ఉత్సవాలలో వాసవి క్లబ్స్ జిల్లా క్యాబినెట్ కార్యదర్శి సేవ కేశెట్టి వంశీకృష్ణ, కోశాధికారి కొంకుముట్టి వెంకటేష్, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ దొంతుల ముఖేష్, ఆక్కెనపెల్లి రవీందర్, క్యాబినెట్ జాయింట్ సెక్రటరి కాచం సతీష్, జిల్లా అధికారి నాగిశెట్టి జ్యోతి, రీజియన్ సెక్రటరి తాటిపెల్లి సాయివర్ధన్, జోన్ చైర్మన్లు ఇరుకుల్ల సూర్యనారాయణ, పాత సాయిసూరజ్‌తో పాటు మంచిర్యాల వాసవిక్లబ్, వనితక్లబ్, యూత్‌క్లబ్, ఇందారం కపుల్స్‌క్లబ్, వేంపల్లి వనిత క్లబ్, చెన్నూర్ వనిత క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారుల, సభ్యులు, విశ్వనాథ ఆలయ అర్చకులు నరహరిశర్మ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఎంపి ఇంటి ముట్టడికి యత్నించిన బిజెపి మహిళలు

### అడ్డుకున్న పోలీసులు, ఆందోళన, రాస్తారోకో



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలనే ఉద్దేశ్యంతో దేశ ప్రధాని నరేంద్ర మోది పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టడంతో కాంగ్రెస్ పార్టీ ఈ బిల్లును వ్యతిరేకించడంతో బిజెపి నాయకురాళ్ళు, మహిళలు శనివారం మంచిర్యాలలోని ఎంపి గడ్డం వంశీకృష్ణ ఇంటిని ముట్టడించడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. మహిళా బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని పెద్దపల్లి పార్లమెంటు సభ్యుడు గడ్డం వంశీకృష్ణ ఇంటిని ముట్టడించడానికి మహిళలు భారీగా రావడంతో పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులతో మహిళలు వాగ్వాదానికి దిగినప్పటికి ఎంపి ఇంటిని ముట్టడించకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేయడంతో బిజెపి నాయకురాళ్ళు, మహిళలు రోడ్డుపై రాస్తారోకో నిర్వహించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు జోగుల శ్రీదేవి, మహిళా నాయకురాళ్ళు మాట్లాడుతూ, 1996 మహిళల రిజర్వేషన్ బిల్లు అప్పటి ప్రధాని దేవేగౌడ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన కాగ్రెస్ మద్దతు ఇవ్వకుండా ఆ చట్టంగా మారకుండా అడ్డుకుందని, 1998, 1999, 2003 అప్పటి ప్రధాని వాజ్‌పేయి నాయకత్వంలోని ఎన్డిఎ ప్రభుత్వం నాలుగు సార్లు ఈ బిల్లు తీసుకువచ్చిందని తెలిపారు. ఈ బిల్లులో రెండింట మూడవ వంతు మెజారిటి కోసం కాంగ్రెస్ మద్దతు కీలకం కావడంతో ప్రతీసారి కాంగ్రెస్ పార్టీ మహిళా బిల్లును అడ్డుకుంటువచ్చిందని ఆరోపించారు.

## జనాభా లెక్కల్లో కచ్చితత్వం పాటించాలి

### జాయింట్ కలెక్టర్ డేవిడ్

**ప్రజాపక్షం / తిర్యాణి :** జనాభా లెక్కల సేకరణలో ఖచ్చితత్వం, పారదర్శకత అత్యంత ముఖ్యమని జాయింట్ కలెక్టర్ డేవిడ్ పేర్కొన్నారు. శనివారం తిర్యాణి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరై పలు సూచనలు చేశారు. ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను సమగ్రంగా, తప్పులు లేకుండా నమోదు చేయాలని, జనాభా లెక్కలు ప్రభుత్వ అభివృద్ధి ప్రణాళికలు, సంక్షేమ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తాయని, ఉపాధ్యాయులు తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వహించాలని కోరారు. లెక్కల సేకరణ సమయంలో ప్రజలతో మర్యాదగా వ్యవహరించడంతో పాటు వారి వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి సందేహాలు వచ్చినా వెంటనే ఉన్నతాధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడివో మల్లేష్, మండల విద్యాధికారి అంజయ్య, ఉపాధ్యాయులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## తిర్యాణిలో వైద్య శిబిరం.. 150 మందికి క్షయ పరీక్షలు

**ప్రజాపక్షం / తిర్యాణి :** కొమురం భీం జిల్లా తిర్యాణి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో సుమారు 150 మందికి టిబి పరీక్షలు నిర్వహించారు. సర్పంచ్ రాయి సిడాం వినోద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతాల్లో ఇలాంటి వైద్య శిబిరాలు తరచుగా నిర్వహించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యశ్వంత్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు అందించడం ద్వారా ప్రజల్లో అవగాహన పెరుగుతుందని తెలిపారు. వ్యాధులను ముందుగానే గుర్తించి చికిత్స అందించడం ద్వారా మెరుగైన ఫలితాలు ఉంటాయని పేర్కొన్నారు.

ఈ శిబిరానికి గ్రామ ప్రజల నుండి మంచి స్పందన లభించింది. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఎన్. కాంతలీల, హెచ్ఈఓ ఎం. వీరేష్, ఎమ్ఎల్‌హెచ్‌పి పీ. అనుష, ఏఎన్ఎమ్‌లు బి. లలిత, ఎం. భారతి, పీఎం జన్మన్ సిబ్బంది రమ, సంధ్య, శ్రావణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## చదువు, క్రమశిక్షణతోనే యోగ్యత సాధ్యం

### ప్రొఫెసర్ ఆచ్చి శ్రీనివాస్

**ప్రజాపక్షం/ సిరికొండ:** ఇచ్చోడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పోర్ట్స్, కల్చరల్ డే వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. ముఖ్య అతిథి ప్రొఫెసర్ ఆచ్చి శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో ఒకే లక్ష్యంపై దృష్టి పెట్టినప్పుడే విజయం సాధిస్తారని తెలిపారు. యోగ్యత అనేది సర్టిఫికెట్ల వల్ల కాకుండా నిరంతర చదువు, ప్రయత్నం ద్వారా లభిస్తుందని పేర్కొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. సరస్వతి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాదా బైనామా పట్టాల పంపిణీ

**ప్రజాపక్షం/ నేరడిగొండ:** రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పిఓటి, సాదా బైనామా పట్టాలను వెంటనే పంపిణీ చేయాలని లైవ్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన నేరడిగొండలో విలేకరులతో మాట్లాడారు. పట్టాల పంపిణీలో జరుగుతున్న ఆలస్యం వల్ల ఆదివాసీ గిరిజన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం గతంలోనే సర్వేలు పూర్తి చేసినప్పటికీ ఇప్పటివరకు పట్టాలు అందజేయలేదని విమర్శించారు. తక్షణమే పట్టాలు అందించి, రైతులకు రావాల్సిన సబ్సిడీలు వచ్చేలా చూడాలని కోరారు. గిరిజన రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం చొరవ చూపాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో లైవ్ మండల అధ్యక్షుడు పాండు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలి

**ప్రజాపక్షం/ తలమడుగు:** తలమడుగు మండల కేంద్రంలో శనివారం బీజేపీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల నూతన ఇంచార్జి గణేష్ పటేల్‌ను పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని, అందుకు కార్యకర్తలు బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ పట్టుదలతో పనిచేసి ప్రజా సమస్యలపై పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నక్క ధనుంజయ్, జిల్లా ఉపాధ్యక్షుడు బొంద్ల వెంకటస్వామి, నాయకులు ప్రేమేందర్, నాగార్జున రెడ్డి, దేవన్న, కిరణ్, కాశీరామ్, శ్రీనివాస్, పురుషోత్తం, రవి, ఉత్తమ్, మాధవ్, వివిధ మోర్చాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల పార్లమెంట్ ముట్టడి

### సెలవుల కోసం ఐసీడీఎస్‌లో వినతి

**ప్రజాపక్షం/ ఆదిలాబాద్ రూరల్:** అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 21 నుండి 23 వరకు ఢిల్లీలో నిర్వహించనున్న పార్లమెంట్ ముట్టడికి జిల్లా నుండి 22 మంది ప్రతినిధులు తరలివెళ్తున్నారు. ఈ నేపథ్యంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ ఆధ్వర్యంలో ఐసీడీఎస్ సూపరింటెండెంట్ పద్మకు శనివారం లీవ్ లెటర్ అందజేశారు. ఈ నెల 20 నుండి 25 వరకు సెలవులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా కోరారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అంగన్‌వాడీలకు అన్ని ప్రభుత్వ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లీవ్ లెటర్ అందజేతపై అధికారులు సానుకూలంగా స్పందించారని దేవేందర్ తెలిపారు. అంగన్‌వాడీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు ఛాయా, నాయకురాలు జంగుబాయి పాల్గొన్నారు.

## కూలీలకు ఓఆర్ఎస్, గ్రీన్ నెట్ అందజేత

**ప్రజాపక్షం/ తలమడుగు:** తలమడుగు మండలం సుంకిడి గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శనివారం నిత్యావసర సౌకర్యాలు కల్పించారు. ఎండల తీవ్రత దృష్ట్యా కూలీల రక్షణ కోసం సర్పంచ్ మగ్గిడి సర్సమ్మ ప్రకాష్ వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీరు, నీడ కోసం గ్రీన్ నెట్ అందజేశారు. ఈ సందర్భంగా కూలీలు మాట్లాడుతూ.. ఎండలు ఎక్కువగా ఉండటంతో పనులు చేయడం ఇబ్బందిగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు సమయాల్లో ఉన్న ఫోటో క్యాప్చర్ నిబంధనను సడలించి, ఒకేసారి ఉండేలా చూడాలని అధికారులను కోరారు. పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్తల అరెస్టు

ప్రజాపక్షం / రెబ్బెన : మహిళల రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంటోందని ఆరోపిస్తూ రెబ్బెన మండల కేంద్రంలో నిరసన చేపట్టిన బిజెపి కార్యకర్తలను పోలీసులు శనివారం అరెస్టు చేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ఆదేశాల మేరకు మండల ప్రధాన కార్యదర్శులు సునర్కర్ తిరుపతి, పసుపులేటి మల్లేష్ నేతృత్వంలో ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన మహిళల 33 శాతం రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో కాంగ్రెస్, ఇతర పార్టీలు అడ్డుకొని నారీమణులకు అన్యాయం చేస్తున్నాయని వారు మండిపడ్డారు. తెలంగాణ కాంగ్రెస్ తీరుకు వ్యతిరేకంగా బిజెపి శ్రేణులు నిరసన తెలుపుతుండగా రెబ్బెన పోలీసులు వారిని అదుపుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మహిళా బిల్లు ఆమోదం పొందకుండా అడ్డుపడటం సరికాదని నాయకులు విమర్శించారు. కొయ్యడ మహేందర్ గౌడ్, కార్యదర్శి రాజశేఖర్, శ్రీకాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ పంపిణీ

ప్రజాపక్షం/బాల్కొండ : మండలంలోని కిసాన్‌నగర్‌కు చెందిన నలుగురు లబ్దిదారులకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి సహకారంతో సిఎంఆర్ఎఫ్ చెక్కులను బీఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో సర్పంచ్ రాంరాజ్‌గౌడ్, ఉపసర్పంచ్ స్వామినాథ్, గ్రామశాఖ అధ్యక్షులు శరత్‌కుమార్, సీనియర్ నాయకులు రహీముద్దీన్‌లు 67 వేల చెక్కులను పంపిణీ చేశామన్నారు. దీనికి గాను లబ్దిదారులు ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రమాకాంత్, ప్రసాద్, సభ్యులు మోతిరాం, హమీద్, కార్యకర్తలు శ్రీనివాస్, చంద్రముని, కమలాకర్ పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన

ప్రజాపక్షం/ముప్కాల్ : మెండోరా మండలంలోని దూద్‌గాం గ్రామంలో కోతి దేవుని సమీపంలోని బ్లాక్‌స్పాట్ ప్రాంతంలో రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన నిర్వహించినట్లు సిఐ, ఎస్సై తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణపై సమగ్రంగా అవగాహన కల్పించామన్నారు. రోడ్డుపై ధాన్యం ఆరబెట్టడంతో వాహనదారులకు ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయని అలాంటి చర్యలను పూర్తిగా నివారించాలని సూచించారు. ప్రజలు రోడ్డు భద్రతపై చైతన్యవంతులు కావటంతో పాటు భవిష్యత్తులో ప్రమాదాలను నివారించేందుకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## సన్మానం

ప్రజాపక్షం/భీమ్‌గల్ : మండలంలోని గోన్‌గొప్పుల గ్రామానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను మంజూరు చేయిస్తుండటంతో పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌ను సన్మానించామన్నారు. పిసిసి అధ్యక్షునికి శాలువతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపామన్నారు.

## జనగణన మొదటి విడత శిక్షణ ప్రారంభం

ప్రజాపక్షం/బాల్కొండ : మండలంలో జనగణన ప్రక్రియకు సంబంధించిన మొదటి విడత శిక్షణ ఈనెల 18 నుంచి 21 వరకు 3 రోజుల పాటు జడ్పీహెచ్‌ఎస్‌లో కొనసాగుతుందని, మొదటి విడతగా 34 మంది ఎన్యుమరేటర్లు, 4 సూపర్‌వైజర్లకు ప్రత్యేకంగా శిక్షణ నందిస్తున్నామన్నారు. అసిస్టెంట్ ఛార్జి ఆఫీసర్, ఎంఈఓ రాజేశ్వర్ మాట్లాడుతూ ఈసారి జనగణన పూర్తి డిజిటల్‌తో కూడుకుందని జనగణనలో ప్రతి వివరాన్ని జాగ్రత్తగా నమోదు చేయటం అత్యంత ముఖ్యమని తెలిపారు.

## శ్యాంరావు పటేల్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



ప్రజాపక్షం / కెరమెరి : కెరమెరి మండల కేంద్రంలో శ్రీ పెందోర్ శ్యాంరావు పటేల్ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వర్గీయ పెందోర్ శ్యాంరావు పటేల్ స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి శనివారం ప్రారంభించారు. ముందుగా శ్యాంరావు పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఆమె క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఎండలు తీవ్రంగా పెరుగుతున్న దృష్ట్యా క్రీడాకారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఉదయం, సాయంత్రం వేళల్లోనే పోటీలు నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పెందోర్ ఆనందరావు, మాజీ ఎంపిపిలు అబ్దుల్ కలాం, పెందోర్ మోతిరాం, మాజీ జడ్‌పిటిసి దుర్పతబాయి, తహసిల్దార్ సంతోష్, ఎంపిడిఒ సాయిరాం, ఎస్ఐ మధుకర్, ఉప సర్పంచ్ శ్రీకాంత్ పాల్గొన్నారు. అలాగే సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పెందోర్ శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మునీర్ అహ్మద్, బిజెపి అధ్యక్షులు సెడ్మకి తుకారాం, కాంగ్రెస్ అధ్యక్షులు కుసుంరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాజిద్, సర్పంచులు కొద్దు, లచ్చు, మాజీ ఉప సర్పంచులు యునుస్, నిసార్ అహ్మద్, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు కోవ విజయ్, ధనోర ఉప సర్పంచ్ రిజ్వాన్, నాయకులు దందు, కుద్బోద్దీన్, నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ధర్మ ప్రచార సభ జిల్లా అధ్యక్షుడిగా విజయ్



ప్రజాపక్షం / కాగజ్ నగర్ : అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడిగా కుంచాల విజయ్ ఎన్నికయ్యారు. కాగజ్‌నగర్ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం నిర్వహించిన ఎన్నికల్లో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి జనగామ తిరుపతి, పరిశీలకులు ఇస్లావత్ నగేష్ పర్యవేక్షణలో జరిగిన ఈ ప్రక్రియలో ప్రధాన కార్యదర్శిగా బర్ల కిరణ్ కుమార్, కోశాధికారిగా గోడిసెల రాజశేఖర్‌ను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కోశాధికారి పోతురాజుల రమేష్, జిల్లా శాశ్వత గౌరవ అధ్యక్షుడు ఎనగంటి బిక్షపతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఉపాధ్యక్షుడిగా వెంకట్ గౌడ్, సంయుక్త కార్యదర్శిగా కందిమల్ల వెంకటేష్, పిఆర్వోగా సత్యనారాయణ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గంతో ఎన్నికల అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ అయ్యప్ప ధర్మ ప్రచార కార్యక్రమాలను పకడ్బందీగా ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. కమిటీ సభ్యులుగా పోతురాజుల మదుసుదన్, మలిశెట్టి మధుకర్, మొరేయ్ తిరుపతి నియమితులయ్యారు.

## కులగణన నివేదిక ప్రకారం మాదిగల జనాభా శాతానికి తగినట్లుగా రిజర్వేషన్లు

ప్రజాపక్షం/నిజామాబాద్ : రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగి ఉన్న ఏకైక కులం మాదిగలు మాత్రమేనని గత 12 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ చేస్తున్న ప్రకటన సత్యమని కుల గణన రిపోర్టు రుజువు చేసిందని ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ అన్నారు. మా జనాభా 10 శాతం నుంచి 11 శాతం ఉందని, ఎస్సీ వర్గీకరణలో కూడా మాకు అంతే వాటా కేటాయించాలని మందకృష్ణ గతంలో లేవనెత్తిన ప్రశ్నలు సంపూర్ణ న్యాయమని కులగణన రిపోర్ట్‌తో స్పష్టమైందన్నారు. ప్రెస్‌క్లబ్‌లో ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రమోద్ మాదిగ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన నివేదికలో మాదిగల జనాభా 10.3 శాతంగా తేలిందని దానికనుగుణంగా ఎస్సీ వర్గీకరణలో 1011 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని సిఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. దేశంలో మొదటిగా మహాత్మునిగా నిలిచిన మహాత్మా పూలే సేవలను స్మరించుకోవటం ప్రతిఒక్కరి బాధ్యత అన్నారు. సమావేశంలో ఎంఎంఎస్, ఎంఆర్‌పిఎస్ నాయకులు యమున, భూమయ్య, ప్రవీన్, మారుతి, పద్మ, సంజీవయ్య, మహేష్, రాహుల్, ఎల్లన్న, సత్యం పాల్గొన్నారు.



## 50 ఫీట్ల ఆభయాంజనేయ స్వామి ఆలయంలో నవగ్రహాల గుణప్రతిష్టాపన

ప్రజాపక్షం/నిజామాబాద్ : నగరంలోని వినాయక్‌నగర్ 54 ఫీట్ల ఆభయాంజనేయ స్వామి ఆలయంలో దాతల సహకారంతో ఆదివారం, సోమవారం శివపంచాయతన పూర్వక విగ్రహాలతో పాటు నవగ్రహాల పునఃప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు అధ్యక్షులు ఆకుల శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి బాడ్సి చంద్రశేఖర్ గౌడ్, గంగారెడ్డి తెలిపారు. ఆలయ పూజారి గుణవంతు రావు, వేదపండితులు సాయితేజతో పాటు పూజారుల ద్వారా నిర్వహించనున్నామని ఆదివారం 912 గంటల వరకు పూజా కార్యక్రమాలు ఉంటాయని, సోమవారం ఉదయం 8 గంటల నుంచి 1 గంటల వరకు విగ్రహాల ప్రతిష్టాపన విగ్రహాల ప్రతిష్టాపనలో దాతలు భక్తులు కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేసి స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు.

## సీడ్ ప్రాసెసింగ్ యూనిట్లపై ఆకస్మిక తనిఖీలు

ప్రజాపక్షం/బోధన్: వర్ని మండలంలోని పలు సీడ్ ప్రాసెసింగ్ యూనిట్లలో శనివారం నిజామాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరస్వామి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూనిట్ల నిర్వహణలో పాటించాల్సిన సాంకేతిక అంశాలపై నిర్వాహకులతో చర్చించారు. సీడ్ ప్రాసెసింగ్ యూనిట్లలో నిర్వహిస్తున్న రిజిష్టర్లను పరిశీలించారు. తేమ శాతం సరైన స్థాయిలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే తేమ శాతాన్ని ఆధారంగా చేసుకొని లాట్‌వారీ రికార్డులను ఖచ్చితంగా నిర్వహించాలన్నారు.

## భర్త అదృశ్యం.. కేసు నమోదు

ప్రజాపక్షం / జన్నారం : జన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలో భర్త అదృశ్యమైనట్లు భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గుర్రం ఉదయ్ కిరణ్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దండేపల్లి మండలం నాగసముద్రం గ్రామానికి చెందిన గూడ మల్లేష్ శుక్రవారం తిమ్మాపూర్ గ్రామ శివారులోని రామాలయం వెనుక మరికొంతమందితో కలిసి పార్టీ చేసుకుంటున్నాడు. చీకటి పడిన తర్వాత ఆ ప్రాంతంలో ఎవరో టార్చ్ లైట్ వేయడంతో పోలీసులు వచ్చారని భయంతో అక్కడ ఉన్నవారందరూ పరుగులు తీశారు. అనంతరం మల్లేష్ భార్య సుజాత తన భర్తకు ఫోన్ చేయగా మొబైల్ స్విచ్ ఆఫ్ రావడంతో ఆందోళనకు గురైంది. పారిపోయే క్రమంలో తన భర్త ఎటు వెళ్ళాడో తెలియక, చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## అటవీ మార్గాల్లో గంటకు 30 కి.మీ. వేగమే పరిమితి

### అటవీ డివిజనల్ అధికారి రామ్మోహన్

ప్రజాపక్షం / జన్నారం: కవ్వాల్ టైగర్ రిజర్వ్ జన్నారం డివిజన్ పరిధిలోని అటవీ మార్గాల ద్వారా ప్రయాణించే వాహనదారులు గరిష్ఠంగా గంటకు 30 కిలోమీటర్ల వేగ పరిమితిని ఖచ్చితంగా పాటించాలని అటవీ డివిజనల్ అధికారి రామ్మోహన్ సూచించారు. అటవీ మార్గాల్లో వేగ నియంత్రణ పాటించకపోవడం వల్ల గతంలో పలు ప్రమాదాలు జరిగి వన్యప్రాణులు, పశువులతో పాటు ప్రజలు కూడా గాయపడిన ఘటనలు ఉన్నాయని తెలిపారు. కొన్ని సందర్భాల్లో ప్రాణనష్టం కూడా సంభవించినట్లు ఆయన వెల్లడించారు. అడవి దున్నలు, దుప్పులు, జింకలు తరచుగా రహదారులు దాటే ప్రాంతాలను గుర్తించి ప్రమాదాల నివారణకు బారికేడ్లు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అభయారణ్యం గుండా ప్రయాణించే ప్రతి వాహనదారుడు అటవీ నిబంధనలు పాటించాలని, వేగ పరిమితి మించకుండా ప్రయాణిస్తూ వన్యప్రాణుల రక్షణకు సహకరించాలని కోరారు. ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఈ ప్రకటన విడుదల చేసినట్లు ఆయన తెలిపారు.

## అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

### ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్

ప్రజాపక్షం / జన్నారం : జన్నారం మండలంలోని చింతగూడ ప్రభుత్వ పాఠశాలలో అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాల నివారణపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, విద్యార్థులు చిన్ననాటి నుంచే భద్రతా నియమాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రమాదాలు సంభవించినపుడు భయపడకుండా వెంటనే పెద్దలకు లేదా అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించాలని తెలిపారు. ముఖ్యంగా గ్యాస్ సిలిండర్ వినియోగంలో పాటించాల్సిన జాగ్రత్తలు, వంటగదిలో భద్రత, విద్యుత్ పరికరాల వినియోగంపై విద్యార్థులకు వివరించారు. చిన్నపాటి మంటలు చెలరేగినపుడు వాటిని అదుపు చేసే విధానాన్ని అగ్నిమాపక సిబ్బంది విద్యార్థులకు ప్రత్యక్షంగా చేసి చూపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుతారి సుమలత వినయ్, పాఠశాల ఉపాధ్యాయులు, అగ్నిమాపక సిబ్బంది ఎస్. సతీష్, వై. వినోద్, పి. ప్రశాంత్, ఎం. మధుకర్, డి. శివకృష్ణ, టి. శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాపక్షం / కోటగిరి : కోటగిరి మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల డీలర్ల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ డీలర్లు స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్స్‌ను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న వరి వంగడాల విత్తనాలను అందుబాటులో ఉంచి రైతులకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా నకిలీ విత్తనాలపై అప్రమత్తంగా ఉండాలని, రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఇన్పుట్లు అందేలా అధికారులు, డీలర్లు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా బిటి3 పత్తి విత్తనాలు, గ్లైఫోసేట్ విక్రయించడం లేదా నిల్వ ఉంచడం చట్టరీత్యా నేరమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. విత్తనాలు, ఎరువులను నిర్ణీత ఎంఆర్పి ధరలకే విక్రయించాలని, పారాక్వాట్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. చట్టాలు, ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే డీలర్లపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## పాఠశాలకు కళావేదిక కానుక

### దాత ప్రజత్ కుమార్‌కు ఘన సన్మానం

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని పుస్పూర్ గ్రామంలో విద్యార్థుల సాంస్కృతిక వికాసానికి భరోసా లభించింది.బోర్గం హైస్కూల్‌కు చెందిన ప్రజత్ కుమార్ తన సొంత నిధులతో పుస్పూర్ పాఠశాల ఆవరణలో ఒక చక్కని కళావేదికను నిర్మించి విద్యార్థులకు,ఉపాధ్యాయులకు అంకితం చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ఒక ఉపాధ్యాయుడే స్వచ్ఛందంగా ముందుకు రావడం పట్ల సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.ఈ క్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీ నరసయ్య,గ్రామస్తులు కలిసి దాత ప్రజత్ కుమార్‌ను,ఆయన కుటుంబాన్ని ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు.విద్యా రంగానికి,సామాజిక సేవా కార్యక్రమాలకు అండగా నిలుస్తున్న ప్రజత్ కుమార్ కుటుంబం ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని గ్రామ ప్రజలు ఈ సందర్భంగా భగవంతుని ప్రార్థించారు.ఈ వేదిక ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు గొప్ప అవకాశం లభిస్తుందని పాఠశాల సిబ్బంది,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.గ్రామ ప్రముఖులు,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## శిథిలా వస్థలో వాటర్ ట్యాంక్

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** కంజర్ గ్రామంలో మంచినీటి వాటర్ ట్యాంక్ శిథిలవస్థకు చేరింది.వాటర్ ట్యాంక్ యొక్క లోపలి పైభాగం పెచ్చులూడుతూ చీకులు బయటకు కనిపిస్తూ సిమెంట్ పెచ్చులు వాటర్ ట్యాంకు నీటిలో పడుతున్నాయి గత కొన్ని నెలలుగా వాటర్ ట్యాంకును శుభ్రం చేయడానికి గ్రామ పంచాయతీ సిబ్బంది భయందోలనకు గురవుతున్నారు.ట్యాంకులు శుభ్రం చేయకుండానే నీటిని వదులుతున్నారు.ఈ సమస్యపై సర్పంచ్ చందు గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లు గురువారం రోజున ఎంపీడీవో అరుణ రాణి, ఎంపిఓ గోవర్ధన్ కు సమస్యను వివరిస్తూ, నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి కృషి చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ

**ప్రజాపక్షం/కుంటాల :** మండల కేంద్రంలో ఎండల తీవ్రత దృష్ట్యా,ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశంలో శనివారం 10వ వార్డు మెంబర్ జుట్టు అభిషేక్ కుమార్ ఆధ్వర్యంలో సుమారు 350 మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఎండ వేడిమి నుండి ఉపశమనం పొందడానికి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు.తీవ్రమైన వేసవి వేడి కారణంగా శరీరంలో నీరసం,డీహైడ్రేషన్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## చలివేంద్రం ఏర్పాటు

**ప్రజాపక్షం/బోథ్ :** బోథ్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ కుర్మే అన్నపూర్ణ మహేందర్ మండల కేంద్రానికి పనుల నిమిత్తం వచ్చి ప్రజల దాహార్తిని తీర్చడానికి వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకొని ఈ చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది అని తెలిపారు.వడదెబ్బకు గురికాకుండా నీటిని ఎక్కువగా త్రాగాలని తద్వారా వేసవి ఎండ తీవ్రతనుండి రక్షించుకొవచ్చు అని తెలియజేశారు. ఎంపీడీవో రమేష్ ,ఎంపీఓ,ఈవో అంజయ్య,ఉప సర్పంచ్ విజయ లక్ష్మి భవాని రమేష్ సన్నీరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా అరైవ్అలైవ్ వైద్య శిబిరం

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రాంతీయ రవాణా శాఖ(ఆర్‌టీఓ) కార్యాలయంలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా డ్రైవర్ల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి జిల్లా స్థాయి ఉన్నతాధికారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. జిల్లా రవాణా అధికారి (ఆర్‌టీఓ) దుర్గా ప్రసాద్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి(డిఎంహెచ్ఓ)రాజేందర్,జిల్లా విద్యాశాఖాధికారి (డిఈఓ) భోజన్న,మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్(ఎంవిఐ) మహేందర్,జిల్లా మలేరియా అధికారి (డిఎంఓ) రవీందర్ పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో డ్రైవర్ల శారీరక దృఢత్వం,ముఖ్యంగా స్పష్టమైన కంటి చూపు అత్యంత కీలకమని నొక్కి



చెప్పారు.నిర్లక్ష్యం వహించకుండా ప్రతి డ్రైవర్ క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలలి,తద్వారా సురక్షిత ప్రయాణాన్ని నిర్ధారించుకోవచ్చని సూచించారు.శిబిరానికి వచ్చిన డ్రైవర్లకు వైద్య బృందం ఆధ్వర్యంలో సమగ్ర పరీక్షలు నిర్వహించి,దృష్టి లోపాలు ఉన్న వారికి అవసరమైన మందులు,సలహాలను అందజేశారు.రవాణా,వైద్య శాఖల సమన్వయంతో నిర్వహించిన పలువురు అధికారులు,సిబ్బంది,వాహన చోదకులు పాల్గొన్నారు.

# రైతులకు బాసటగా కాంగ్రెస్ ప్రభుత్వం

**ప్రజాపక్షం/ముధోల్ :** రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం బాసటగా నిలిచి అన్ని విధాలా ఆదుకుంటోందని బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ షిందే ఆనంద్ రావు పటేల్ స్పష్టం చేశారు.శనివారం మండల కేంద్రమైన ముధోల్ లో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.రైతు పండించిన ప్రతి పంటను కొనుగోలు ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తుందన్నారు.రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు.రైతు బీమా,రైతు భరోసా,రుణమాఫీ వంటి పథకాలను అమలు చేసి ప్రజల ఆకాంక్ష మేరకు ప్రభుత్వం అభివృద్ధి వైపు ముందుకు వెళ్తోంని వెల్లడించారు.ప్రజాపాలన ప్రగతి బాట కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను పరిష్కారమయ్యేందుకు కార్యాచరణ రూపొందించిందని రోజు వారీగా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోంని వివరించారు.ఇటీవల కురి



సిన వర్షం వల్ల నష్టపోయిన పంటలను సైతం ప్రభుత్వం కొనుగోలు చేసి త్వరితగతిన రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తోందన్నారు.ప్రతి ప్రభుత్వం పథకంలో ప్రజలు భాగస్వాములై లాభ పొందాలని ఆకాంక్షించారు.వైస్ చైర్మన్ రౌఫ్,ముధోల్ గ్రామ సర్పంచ్ ఇజాజోద్దీన్,సిఈఓ భూమయ్య,సర్పంచ్‌ల మండల అధ్యక్షుడు కిష్టయ్య,వార్డు సభ్యులు విశ్వంబర్,అబ్బు,రైతులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి అటవీ శాఖ అనుమతులు కల్పించండి

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ నియోజకవర్గ పెంబి మండలం కోరకంటి తండా గ్రామపంచాయతీ ప్రజలు హైదరాబాద్‌లోని జాతీయ ఎస్టీ కమిషన్ నెంబర్ జాతోత్ హుసేన్ నాయక్ ని శనివారం రోజున కలిసి తమ గ్రామ సమస్యల గురించి వినతిపత్రం అందజేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ కోట్నాక్ లక్ష్మ ణ్ తెలిపారు.తమ గ్రామానికి ప్రధాన సమస్యలుగా ఉన్న త్రీఫేస్ కరెంట్ సౌకర్యం కల్పించాలని,అంకెన గ్రామం నుండి కోర్‌కంటి తండా వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని,అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు అయ్యే విధంగా చూడాలని,అంగన్వాడీ భవన నిర్మాణం,గ్రామపంచాయతీ భవన నిర్మాణం జరిపించాలని ఇటువంటి పలు అభివృద్ధి పనులకు అటవీశాఖ అధికారులు అడ్డుపడుతున్నారని,తమ



ప్రధాన సమస్యలకు పరిష్కారం చూపాలని జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ కి వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాణావత్ జనార్ధన్,రామారావు నాయక్,గణేష్,సూర్యభన్,సుంగు మాధవ్,బాధవత్ అనిల్,గేడం దేవారావ్ పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లాలో రేపటి నుండి ఓపెన్ స్కూల్ పరీక్షలు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీ నుండి 27వ తేదీ వరకు నిర్వహించనున్న సార్వత్రిక పదవ,ఇంటర్మీడియట్ పరీక్షలకు నిర్మల్ జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న వెల్లడించిన వివరాల ప్రకారం ఈ పరీక్షల కోసం జిల్లా వ్యాప్తంగా మొత్తం 9 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశారు.పతవ తరగతి పరీక్షకు 4,953 మంది విద్యార్థులు,ఇంటర్మీడియట్ పరీక్షకు 3,738 మంది విద్యార్థులు హాజరుకానున్నారు.పదవ తరగతి విద్యార్థుల కోసం నిర్మల్‌లోని సోమవారపేట్ హైస్కూల్,ఖస్బా హైస్కూల్,ఆశ్రమ పాఠశాల,ఆశ్రమ బాలికల పాఠశాలను కేంద్రాలుగా కేటాయించారు.అలాగే ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం నిర్మల్‌లోని జుమ్మెరాత్ పేట్ పాఠశాల,ఈదుగాం పాఠశాల,మంజులాపూర్ పాఠశాలలు,బైంసాలోని మదీనా కాలనీ ప్రభుత్వ పాఠశాలల్లో కేంద్రాలను ఏర్పాటు చేశారు.పరీక్షల నిర్వహణను పర్యవేక్షించేందుకు ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక ఇన్విజిలేటర్‌ను,అలాగే ప్రతి కేంద్రానికి చీఫ్ సూపరింటెండెట్,డిపార్ట్‌మెంటల్ అధికారులను నియమించారు.పరీక్షల్లో ఎటువంటి అక్రమాలు జరగకుండా ప్రతి కేంద్రంలో సిట్టింగ్ స్క్వాడ్ నిఘా ఉంటుందని,పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ,వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు డీఈఓ తెలిపారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపిడిఒ

**ప్రజాపక్షం/బోథ్ :** బాబేరా తండా,బాబేరా,చిందగుడాలో శనివారం ఉపాధి హామీలను పరిశీలించినా ఎంపీడీవో రమేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ న్.యం.యం.ఎస్ యాప్ ద్వారా రెండుసార్లు హాజరు తీసుకునే విధానాన్ని వివరిస్తూ రెండు ఫోటోలకు మధ్య కనీసం నాలుగు గంటల వ్యవధి ఉంటుంది కాబట్టి కూలీలందరూ ఉదయం 6 గంటలలోపు పనికి హాజరు అయి 10 గంటల లోపు రెండవసారి హాజరు వేసుకోవాలని సూచించారు.పనులను కొలతల ప్రకారం చేసినట్లయితే పూర్తి స్థాయి వేతనం అందుతుందని తెలిపారు.పని ప్రదేశంలో త్రాగునీరు కోరకు వసతి ఏర్పాట్లు చేయాలని ఆయా గ్రామ సర్పంచ్ లకు తెలిపారు.

## తెలంగాణ ఏర్పాటుపై తేజస్వీ సూర్య వివాదాస్పద వ్యాఖ్యలు

### రాష్ట్ర వ్యాప్తంగా వెల్లువెతుతున్న నిరసనలు

**ప్రజాపక్షం/ఎడపల్లి:** పార్లమెంట్ వేదికగా బిజెపి ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వాఖ్యలు తెలంగాణలో రాజకీ సెగ రాజేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారత్, పాకిస్థాన్ విభజనతో పోలుస్తూ ఆయన చేసిన వాఖ్యలపై ఎడపల్లి మండలంలో తెలంగాణ లోకల్ ఫోర్స్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టిన కార్యకర్తలు, ఎంపీ తేజస్వీ సూర్య దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ నిరసనలో కార్యక్రమంలో పాల్గొన్న టిఎల్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డల్లా సురేష్ మహాజన్ మాట్లాడుతూ.. బిజెపిపై నిప్పులు చెరిగారు. 60ఏళ్ల పోరాటం, వందలాది విద్యార్థుల బలిదానాల ఫలితంగా సిద్ధించిన తెలంగాణను దేశ విభజనతో పోల్చడం అత్యంత హేయమైన చర్య అని ఆయన మండిపడ్డారు. తెలంగాణ నుంచి గెలిచిన ఎనిమిది మంది బిజెపి ఎంపీలు ఈ వ్యాఖ్యలను ఖండించకపోవడం వారి చేతకాని తనానికి నిదర్శనమని విమర్శించారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ వెంటనే తమ పదవులకు రాజీనామా చేయాలని, అమరవీరుల స్తూపం సాక్షిగా ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి తెలంగాణ జాగృతి నాయకులు శ్రీధర్ గౌడ్, కట్టర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొని బిజెపి వైఖరిని ఎండగట్టారు. జోగరి నరేందర్ గంగా ప్రసాద్ తమ సంఘీభావాన్ని ప్రకటించారు. శివరామ ప్రసాద్, గణపతి, మోహన్ వంటి నేతలు హాజరై తెలంగాణ ఆకాంక్షను కించపరిచే హక్కు ఎవరికీ లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిఎల్ఎఫ్ కార్యకర్తలు, సాయి చిరు, అబ్బులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

**ప్రజాపక్షం/ఎడపల్లి:** రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సీపీ సాయి చైతన్య సూచించారు. శనివారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జాన్కంపేట్ దర్గా వద్ద ఉన్న ప్రమాదకర మూలమలుపును పోలీస్ కమిషన్ స్వయంగా సందర్శించారు. ప్రమాదాలకు దారి తీస్తున్న కారణాలను ఆయన లోతుగా విశ్లేషించారు. జిల్లాలో ప్రమాదాల సంఖ్యను సున్న స్థాయికి తీసుకరావడమే పోలీసుల లక్ష్యమని ఆయన తెలిపారు. ప్రజలు కూడా రోడ్డు భద్రతా నిబందనలను తూచా తప్పకుండా పాటించి పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. నిబంధనల ఉల్లింఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లలోని ఏసీపీలు, అదనపు డీసీపీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## జానాభా గనపై ఉపాధ్యాయులకు శిక్షణ

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని రైతు వేదికలో జనాభా గణనపై ఉపాధ్యాయులకు ఏ న్యూ మారేటర్లకు,సూపర్వైజర్లకు శిక్షకులు దేవేందర్ ఉపాధ్యాయులకు జనాభా గణనపై పలు అంశాలను సూచనలను తెలిపారు.ఈ శిక్షణ మూడు రోజులపాటు ఉంటుందని తెలిపారు. ఎమ్మార్వో రవీందర్ ఎంపీ ఓ సొలమన్ రాజ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## నిర్మల్‌లో జనగణన శిక్షణ కార్యక్రమం ప్రారంభం

### కచ్చితమైన సమాచార సేకరణే లక్ష్యం..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ మున్సిపాలిటీ కార్యాలయ ప్రాంగణంలో శనివారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించే జనగణను(సెన్సస్) శిక్షణ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది.ఈ శిక్షణలో ఎన్యూమరేటర్లు,సూపర్వైజర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చీఫ్,ప్లానింగ్ ఆఫీసర్ జీవరత్నం,రాష్ట్ర మాస్టర్ ట్రైనర్ నీలా రమేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ జీవరత్నం మాట్లాడుతూ..జనగణన ప్రక్రియలో ఎన్యూమరేటర్లు,సూపర్వైజర్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.శిక్షణకు హాజరైన సిబ్బంది అన్ని సెషన్లను శ్రద్ధగా గమనించి,నూతనంగా ప్రవేశపెట్టిన డిజిటల్ ఎన్యూమరేషన్ విధానంపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.ముఖ్యంగా హౌస్ లిస్టింగ్ ప్రక్రియలో ఎటువంటి తప్పులు లేకుండా,అత్యంత ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని ఆయన ఆదేశించారు.ఆధునిక డిజిటల్ పద్ధతుల ద్వారా జనగణన ప్రక్రియను మరింత వేగంగా,పారదర్శకంగా నిర్వహించేలా ఈ మూడు రోజుల శిక్షణ ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఈఓ కార్యాలయ సిబ్బంది లింబాద్రి,ప్రవీణ్ కుమార్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం వహించొద్దు

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** ఉపాధి హామీ ద్వారా నర్సరీలో పెంచుతున్న మొక్కల పెంపకంలో సిబ్బంది నిర్లక్ష్యాన్ని వహించొద్దని డిఆర్డిఓ రఘువరన్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం కుస్తాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో ఉపాధి హామీ పథకం ద్వారా నర్సరీలో పెంచుతున్న మొక్కలను ఆయన అధికారతో కలిసి పరిశీలించారు. వీరి వెంట గ్రామ సర్పంచ్ జెల్లా రాజేశ్వర్, ఉప సర్పంచ్ సరికేల మహిపాల్,ఎంపీడీవో జగదీష్ పంచాయతీ కార్యదర్శి మురళి,ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ పేద్దులు,సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మెట్‌పల్లిలో.. న్యాయరంగానికి గర్వకారణం

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** న్యాయరంగంలో విశిష్ట ప్రతిభ కనబరిచిన సీనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి నాగేశ్వరరావును హైకోర్టు న్యాయమూర్తి రేణుక యెరా ఘనంగా సన్మానించారు. ఆయన చేసిన చట్టపరమైన పరిశోధనలు దేశ అత్యున్నత న్యాయస్థానాల దృష్టిని ఆకర్షించడం విశేషంగా నిలిచింది.సుప్రీం కోర్టు తీర్పు సిబిఐ Vs. హేమేంద్ర రెడ్డి అండ్ ఇతరులు (2023) మరియు అలహాబాద్ హైకోర్టు తీర్పు అజయ్ సింగ్ Vs. స్టేట్ ఆఫ్ యూపీ (2024) కేసుల్లో ఆయన పరిశోధనలను ప్రామాణికంగా ఉదహరించడం ఆయన న్యాయపరమైన ప్రతిభకు నిదర్శనంగా నిలిచింది.గౌరవంతో మెట్‌పల్లి న్యాయవాదులు, న్యాయాధికారులు వ్యక్తం చేశారు.

## వృద్ధుల పోషణ విస్మరిస్తే జైలుకే

### జగిత్యాల ఆర్‌ఒ మధు సూదన్

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** వృద్ధ తల్లి దండ్రుల పోషణ విస్మరించి, వేధింపులకు గురిచేస్తే వారి కొడుకులకు,కోడళ్ళకు, వారసులకు జైలు శిక్ష విధిస్తామని జగిత్యాల డివిజన్ వయో వృద్ధుల సంరక్షణ ట్రిబ్యునల్ అధికారి ఆర్డీవో పి. మధు సూదన్ హెచ్చరించారు. శనివారం వయో వృద్ధుల సంరక్షణ చట్టం కింద వచ్చిన ఫిర్యాదుల మేరకు ఆర్డీవో మధు సూదన్ బుగ్గారం గ్రామానికి చెందిన కొడిమ్యాల రాజయ్య ఇద్దరు కొడుకులు, కోడళ్ళు పోషించక వేధింపులకు గురి చేస్తున్నారని,జగిత్యాల రూరల్ మండలం సంగం పల్లి గ్రామానికి చెందిన బైరి చిన్న మల్లయ్యను కొడుకు కొడుతున్నాడని, జగిత్యాల పట్టణానికి చెందిన సంకోజీ నారాయణ దంపతులను కొడుకు, కోడలు తరుచుగా దాడులు చేస్తున్నారని,వారితో ప్రాణ భయం ఉందనే ఫిర్యాదులపై కొడుకులు, కోడళ్ళను విచారించారు.

## ఇళ్ల దొంగతనాల్లో అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్

**ప్రజాపక్షం/రామగిరి :** ఇళ్లలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠా సభ్యులను రామగిరి పోలీసులు పట్టుకున్నారు. ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ ఎం. రమేష్ తెలిపారు.పోలీసుల సమాచారం మేరకు, ఎస్సై శ్రీనివాస్ సిబ్బందితో కలిసి శనివారం ఉదయం కల్వచర్ల శివారులో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు గతంలో రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో పలు దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నారు.అరెస్టయినవారిలో దాసరి రవి(40),వనం పాపయ్య (31), వనం నగేష్ (30) ఉన్నారు. వీరు పగలు ఇళ్లను రెక్కీ చేసి, రాత్రి తాళాలు పగులగొట్టి బంగారం, నగదు దొంగిలించేవారని పోలీసులు తెలిపారు.

## బీనవేన ఐలయ్య సమాజ ఉన్నతికి పాటుపడాలి

**ప్రజాపక్షం/జమ్మికుంట:** ఉద్యోగ జీవితంలో ఉద్యోగ పదవీ విరమణ అనేది తప్పనిసరి ఉంటుందని రిటైర్మెంట్ తర్వాత సమాజ ఉన్నతికి, సమాజాభివృద్ధికి పాటుపడాలని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్, మండల విద్యాధికారి మంతెన హేమలత అన్నారు. శనివారం జమ్మికుంట పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న బీనవేన ఐలయ్య పదవి విరమణ సందర్భంగా పదవీ విరమణ వేడుకలు సమావేశము ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన నిర్వహించారు. పదవి విరమణ పొందుతున్న ఐలయ్యను ముఖ్య అతిథులు శాలువతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్మన్, ఎంఈఓ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. గత 30 సంవత్సరాల నుండి వివిధ పాఠశాలలో ఐలయ్య నిబద్ధతో, క్రమశిక్షణతో సమయపాలన పాటిస్తూ ఆదర్శంగా నిలుస్తూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేస్తూ వందలాది మందిని డాక్టర్లు ఇంజనీర్లుగా వివిధ రంగాలలో గెజిటెడ్ ఉద్యోగస్తులుగా తీర్చి దిద్దిన ఘనత ఐలయ్యకే దక్కుతుందని వారు కొనియాడారు. ఐలయ్య ఇల్లందకుంట మండలంలోని గడ్డివానిపల్లి గ్రామం లో నిరుపేద కుటుంబంలో జన్మించి, చాలా కష్టపడి స్వయం కృషితో ఉన్నత చదువులు చదివి ఉద్యోగాన్ని సంపాదించి, ఎంతోమంది ఉపాధ్యాయులకు ఆదర్శప్రాయులుగా నిలవడం చాలా గర్వకారణమని వారు కొనియాడారు.విద్యార్థుల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసి, పాఠశాల అభివృద్ధికి విశేష సేవలు అందించారని కొనియాడారు. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చి ఉన్నత విద్యను సాధించి, అనేక మంది విద్యార్థులకు మార్గదర్శకుడిగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన నిష్ఠ, క్రమశిక్షణ, సహృదయత ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అభిప్రాయపడ్డారు. ఐలయ్య మాట్లాడుతూ, విద్యార్థులు, సహచర ఉపాధ్యాయులు ఐలయ్య తో తమ అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, తన సేవా కాలంలో సహకరించిన సహచరులకు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధి కోసం అందరూ కలసి పనిచేయాలని ఆకాంక్షించారు. పదవి విరమణ సందర్భంగా ఆ పాఠశాల విద్యార్థులు బాధపడుతూ ఏడవడంతో పలువురుని కంటతడి పెట్టించాయి. విద్యార్థులు అలరించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

## మహిళా రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా బిజెపి ధర్నా

**ప్రజాపక్షం/జమ్మికుంట :** పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ 33 బిల్లుకు కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాలు వ్యతిరేకంగా ఓటు వేసి అడ్డుకోవాడాన్ని నిరసిస్తూ జమ్మికుంట పట్టణ బిజెపి ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో చేసి కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీ కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు, ఈసందర్భంగా పట్టణ, మండల అధ్యక్షులు కొలకాని రాజు, దొంతరవేన రమేష్ యాదవ్, నిరుపరాణి, కేస స్వరూప గార్లు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా మహిళా రిజర్వేషన్ కోసం ఎదురు చూస్తున్న మహిళలకు కాంగ్రెస్ పార్టీ దాని మిత్రపక్షాలు నిన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకునేందుకు అన్ని పార్టీలు ఒక్కటై బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసి మహిళలపై రాహుల్ గాంధీకి ఉన్న సామాజిక వివక్ష చూపించి, ఉద్యోగ, విద్య, రాజకీయాల్లో వివక్ష చూపడం కాంగ్రెస్ పార్టీకి అలవాటై పోయిందని, కాంగ్రెస్ పార్టీలో ఉన్న మహిళలు కాంగ్రెస్ వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు, రాజకీయ, సామాజిక నిర్ణయాల్లో మహిళల అభిప్రాయాన్ని పట్టించుకోకపోవడం యూపిఏ కూటమికి సిగ్గుచేటు అని తెలిపారు, ప్రతి గ్రామ గ్రామాన కాంగ్రెస్ నాయకులను మహిళలు అడ్డుకొని తమ నిరసన తెలపడానికి మహిళా లోకం సిద్ధంగా ఉందని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు, ఏది ఏమైనా నరేంద్ర మోడీ మహిళా రిజర్వేషన్ బిల్లును రానున్న రోజుల్లో అమలు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ శీలం శ్రీనివాస్, కైలాసకొటి గణేష్, రాచపల్లి ప్రశాంత్, ఆకుల రాజేందర్, రాజేష్ ఠాకుర్, ఆడువాల శ్రీధర్, కొమ్ము అశోక్, రాకేష్ ఠాకూర్, పుల్లూరి ఈశ్వర్, గుర్రం పరుశురాం, ఆకుల తిరుపతి, మహిళా మోర్చ అధ్యక్షురాలు గంగా భవాని, తుర్పాటి శంకర్, శ్రీవర్తి ప్రవీణ్, అఖిల్, పుల్లూరి ప్రశాంత్, తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్‌ల ఫోరం గొల్లపల్లి మండల అధ్యక్షుడిగా ముత్యాల స్వామి

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** ఉప సర్పంచుల ఫోరం గొల్లపల్లి మండల అధ్యక్షుడిగా మల్లన్న పేట ఉప సర్పంచ్ ముత్యాల స్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్,ఆదేశాల మేరకు శనివారం మండలంలోని ఆయా గ్రామాల ఉప సర్పంచ్ లు ప్రత్యేక సమావేశమై అందరూ కలిసి మలన్నపేట గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ ముత్యాల స్వామిని మండల ఉపసర్పంచ్ ఫోరం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం ముత్యాల స్వామి మాట్లాడుతూ ఉప సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నా మీద నమ్మకంతో నన్ను ఎన్నుకున్నందుకు తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.మండలంలోని గ్రామ ఉప సర్పంచులందరినీ కలుపుకుని వారి సమస్యల పరిష్కారానికి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఈ ఎన్నికతో నా మీద ఉన్న బాధ్యత మరింత పెరిగిందని నా మీద నమ్మకం ఉంచి నాకు ఇచ్చిన బాధ్యత సమర్థవంతంగా నిర్వహిస్తానని అన్నారు.నూతనంగా ఎన్నికైన ఫోరం అధ్యక్షులు ముత్యాల స్వామి ని శాలువాతో సన్మానించారు.నా ఎన్నిక కు సహకరించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ భీమా సంతోష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఎన్నిక కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నేరెళ్ల మహేష్, రాఘవపట్నం సర్పంచ్ కాసారపు అరవింద్ గౌడ్,దట్నూర్ సర్ప ంచ్ బేక్కం గంగన్న,గోవిందుపల్లి సర్పంచ్ మ్యాక స్వామి, కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ రెవెళ్ల సత్యనారాయణ గౌడ్, రెవెళ్ల లింగన్న గౌడ్,ఇశ్రాజపల్లి మాజీ సర్పంచ్ చిర్ర గంగాధర్,అబ్బపూర్ మాజీ సర్పంచ్ పురాంశెట్టి వెంకటేశం,ఇశ్రాజపల్లి మాజీ ఉపసర్పంచ్ కొండా వెంకటేష్ గౌడ్ ,నూతన సర్పంచులు,ఉప సర్పంచ్ లు,పాల్గొన్నారు.



## ప్రజలకు న్యాయం చేరువ చేసేందుకు అదనపు కోర్టులు

**ప్రజాపక్షం/కోరుట్ల :** కోరుట్ల పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి, జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు సముదాయంలో శనివారం మొదటి తరగతి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కమ్ అదనపు జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టును హైకోర్టు న్యాయమూర్తి రేణుక యర ప్రారంభించారు.ఈ నూతన కోర్టు ఏర్పాటుతో ప్రజలకు న్యాయ సేవలు మరింత సులభంగా, వేగంగా అందుబాటులోకి వస్తాయని,కోరుట్ల ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని హైకోర్టు న్యాయమూర్తి రేణుక యర సూచించారు. ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు.ఈసందర్భంగా కోరుట్ల కోర్టుకు వచ్చిన న్యాయమూర్తికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం సర్వ మత పెద్దల సమక్షంలో పాస్టర్, ముస్లిం మత గురువు కరీం మౌలానా ప్రార్థన చేసి ప్రారంభించారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలీసుల గౌరవ వందనాన్ని హైకోర్టు న్యాయమూర్తి రేణుక యర స్వీకరించారు.ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడాతూ. కరీంనగర్ జిల్లా కోర్టులో తాను గతంలో న్యాయమూర్తిగా పని చేశానని చెప్పారు. జిల్లా ప్రజలతో మంచి అనుబంధం ఉందన్నారు. కోరుట్లలో అదనపు కోర్టు ప్రారంభించుకోవడం అభినందనీయమన్నారు.

## మైనర్ డ్రైవింగ్ ప్రాణాంతకం..

### తల్లిదండ్రులదే బాధ్యత : ఎస్‌పి

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** రాష్ట్రవ్యాప్తంగా సాగుతున్న ''అరైవ్ అలైవ్'' రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా,నిర్మల్ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం వద్ద ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడుపుతున్న మైనర్లకు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల శనివారం ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా మైనర్లు వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలు,చట్టపరమైన చిక్కుల గురించి ఎస్పీ సుదీర్ఘంగా వివరించారు.మైనర్లు వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని,అపరిపక్వ డ్రైవింగ్ వల్ల ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని ఎస్పీ స్పష్టం చేశారు.తల్లిదండ్రులు బాధ్యతారాహిత్యంగా పిల్లలకు వాహనాలు ఇవ్వడం సరికాదని,ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణనష్టం లేదా శాశ్వత అంగవైకల్యం కలిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు.మైనర్ డ్రైవింగ్ కేసుల్లో తల్లిదండ్రులనే బాధ్యులుగా పరిగణించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.ప్రతి ఒక్కరూ వేగ పరిమితులు పాటించాలని,హెల్మెట్,సీట్ బెల్ట్ ధరించడం వంటి ప్రాథమిక భద్రతా నియమాలను విస్మరించవద్దని సూచించారు.రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని,ప్రజలందరూ సహకరించినప్పుడే ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించగలమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఇన్‌స్పెక్టర్ సమ్మయ్య,ఆర్.ఐ రామ్ నిరంజన్ రావు,ఎస్.ఐలు,ఆర్ఎస్ఐలు మైనర్ల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వైభవంగా స్వామివారి బ్రహోత్సవ కరపత్రాల విడుదల

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** వైశాఖ శుద్ధ పూర్ణిమను పురస్కరించుకుని ఏటా అత్యంత వైభవంగా నిర్వహించే స్వామివారి కల్యాణ బ్రహ్మోత్సవాల సన్నాహకాల్లో భాగంగా శనివారం ఆలయ ప్రాంగణంలో ఉత్సవాల కరపత్రాలను ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ అంగూర్ మహేందర్ ఉత్సవాల వివరాలను వెల్లడిస్తూ,ఈ నెల 29న రాజగోపుర ఆవిష్కరణతో బ్రహ్మోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభం కానున్నాయని తెలిపారు.మే 9వ తేదీన నిర్వహించే మారు వెళ్లి కార్యక్రమంలో భాగంగా స్వామివారు తిరిగి గ్రామానికి చేరుకోవడంతో ఈ బ్రహ్మోత్సవాలు ముగియనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ పాలక మండలి అన్ని ఏర్పాట్లు చేస్తోందని,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరరు.ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ ఇప్ప నర్సారెడ్డి,పాలక మండల సభ్యులు గుమ్ముల నరసయ్య,నర్సారెడ్డి,నరేష్ రెడ్డి,మహేష్,గంగాధర్ పాల్గొనగా,జూనియర్ అసిస్టెంట్ మాధవరావుతో పాటు ఆలయ అర్చకులు శ్రీను,రాము,వెంకటేష్ ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## డయాలసిస్ కేంద్రం ఏర్పాట్లలను పరిశీలించిన

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

**ప్రజాపక్షం/జమ్మికుంట:** తెలంగాణ రాష్ట్రంలో కిడ్నీ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కొత్తగా డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేస్తుంది. ఈ క్రమంలో జమ్మికుంట సామాజిక ఆరోగ్య కేంద్రానికి డయాలసిస్ మంజూరు కాగా శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ, డిసిహెచ్ కృష్ణ ప్రసాద్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రవణ్ కుమార్ తో కలిసి సామాజిక ఆరోగ్య కేంద్రం లో డయాలసిస్ కు అవసరమైన మౌలిక సదుపాయాలు పడకలు,తగినంత స్థలం,గదులు, తాగునీటి సౌకర్యం పరిశీలించారు. హెల్త్ ఆఫీసర్ సదానందం, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలో పోషణ పక్వాడ

**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధర మండలం ర్యాలపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సంతోషిని ఆద్వర్యంలో శనివారం పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణి స్త్రీలు, బాలింత తల్లులకు పోషక ఆహార విలువలను, ప్రాముఖ్యతను సూపర్‌వైజర్ సంతోషిని తెలియజేశారు. అంగన్‌వాడీ కేంద్రా సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీలో పోషణ పక్వాడ నిర్వహించామన్నారు. పరిశుభ్రత, ఆరోగ్య పోషక విలువలు, గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తగు చర్యల గురించి సూచించారు. అనంతరం అన్న ప్రాసన, గర్భిణీ స్త్రీలకు సీమంతం, అక్షరభ్యాసం చేపట్టారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యవతి, అంగన్‌వాడీ టీచర్లు సిందూజ చంద్రకళ, ఆశవర్కర్లు, ఆయాలు, స్థానిక మహిళలు, గర్భిణీలు, బాలింత తల్లులు పాల్గొన్నారు.